ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

ఉదయం 122385

Telephone : 4343

మా కుటుంబంలో అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రములకు.....
మెహర్ క్లాత్ షాపు
ఫోన్ 4134 & 5948
ఏలూరురోడ్ విజయవాడ.2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

File Copy
Dept. of Information and Public Relations


శివాకమర్షియల్ కార్పొరేషన్
GEMINI

సంపుటి 8 :: సంచిక 26 | విజయవాడ, జులై 26, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

శుక్రవారంనాడు తిరిగి మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

తనతో సంప్రతించినమీదట గవర్నర్ నిర్ణయించినట్టు మిశ్రా ప్రకటన

ప్రభుత్వం ఓడిపోతే మధ్యంతరం ఎన్నికలు జరపాలని సూచించగలనని ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

భోపాల్, జులై 25—

మధ్యప్రదేశ్ అసెంబ్లీని 28 వ తేదీన తిరిగి సమావేశ పరుస్తున్నట్టు గవర్నర్ శ్రీ కె.సి.రెడ్డి నేడిక్కడ ప్రకటించారు నేటి ఉదయం ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా గవర్నర్ తనతో సంప్రతించిన మీదటనే ఈ చర్య తీసుకున్నట్టు చెప్పారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీని 28 వ తేదీన తిరిగి సమావేశపరచాలనే కేంద్ర అభిప్రాయంతో ఏకీభవించడానికి తనకెట్టిఅభ్యంతరం లేదని శ్రీ మిశ్రా అన్నారు ఈ సమావేశంలో తన మంత్రి వర్గం ఓడిపోతే అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు జరపాలని గవర్నరుకు సలహాఇచ్చేహక్కు తనకు ఉందనికూడా శ్రీ మిశ్రా అన్నారు.

అసెంబ్లీలో తనకు మెజారిటీ లేకపోయినపక్షంలో దానిని రద్దు చేయాలని తాను సలహా ఇస్తాననే సమయం సరైనదేనని ఆయన అన్నారు.

అసెంబ్లీలో బలా బలాలు తేల్చుకున్నప్పుడు తాను గనుక ఓడిపోతే అప్పుడు కాంగ్రెసు నుంచి ఓడిపోయిన వారి పేర్లు, వారిసంఖ్య తనకు తెలిసిఉంటుందని ఆయన అన్నారు.

ఈ విధంగా అసెంబ్లీని తిరిగి సమావేశపరచడంవల్ల పరిస్థితి స్పష్టపడగలదని, పరిణామంగా తనకు లాభమే చేకూరగలదని శ్రీ మిశ్రా అన్నారు.

అసెంబ్లీని రద్దుచేయాలని గవర్నర్‌కు సలహా ఇచ్చే అధికారం తనకు ఉన్నదనే విషయానికి సంబంధించి తన వైఖరిలో ఎటి మార్పు లేదని శ్రీ మిశ్రా అన్నారు. గత జనరల్ ఎన్నికలలో తనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ కలసినప్పటికి ప్రజలు తనకు స్పష్టమైన అధిక్యతను సమకూర్చారని. అందుచేత తనకు ఆ అధికారం వుందని ముఖ్యమంత్రి అన్నారు.

గత జనరల్ ఎన్నికలలో 296 మంది సభ్యులుగల శాసనసభలో 167 మంది కాంగ్రెసు సభ్యులు ఎన్నుకోబడ్డారని, తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని 175 కు పెంచుకుందని ఆయన అన్నారు. అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ప్రారంభం అయ్యేముందు మూడవ తేదీన ఎనిమిదిమంది సభ్యులు కాంగ్రెసులో చేరారని ఆయన అన్నారు. అసెంబ్లీలో 36 మంది కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షంతో చేతులుకలుపుకున్నట్టు పత్రికటించడంతో ప్రస్తుత సంక్షోభం ప్రారంభమైందని ఆయన అన్నారు. దాంతో సంయుక్త విధాయక దళ్ తన బలాన్ని 155 కు పెంచుకుందని ఆయన అన్నారు.

కాంగ్రెసు టిక్కెట్టుమీద ఎన్నుకోబడిన కొందరు సభ్యులు ప్రజలను మోసగించి ప్రతిపక్షాలలో చేరివున్నపుడు వారిని, ప్రతిపక్షాలనుకూడ సర్వాధికారాలుగల ప్రజలముందుకు వెళ్ళేటట్టు చేయాలని శ్రీ మిశ్రా అన్నారు.

అసెంబ్లీని వాయిదావేసి తిరిగి సమావేశపరచేలోపుగా కాంగ్రెసునుంచి బయటకు పోయినవారిని తిరిగి కాంగ్రెసులోకి తీసుకురావడానికి ఏమైనా బేరాలు జరిగాయా అన్న ప్రశ్నకు సమాధానంగా, తనమట్టుకు తాను ఢిల్లీలో కాంగ్రెసు నుంచి విడిపోయినవారిని ఎవ్వరినీ కలుసుకోలేదని శ్రీమిశ్రా అన్నారు. భోపాల్‌లో కూడా అటువంటి బేరాలు పెట్టాలనే ఉద్దేశం తన తెంతమాత్రం లేదని ఆయన అన్నారు.

కాంగ్రెసు నుంచి బయటకు వెళ్ళినవారికి నిజంగా స్వేచ్ఛ వుంటే వారు పరిస్థితులను పరిశీలించి, తిరిగి కాంగ్రెసులో చేరగలరని శ్రీ మిశ్రా అన్నారు. వారికి వాస్తవమైన ఇబ్బందులేమైనా వుంటే తగిన సమయంలో వాటిని పరిష్కరించడానికి తాను సిద్ధంగా వున్నట్టు శ్రీ మిశ్రా అన్నారు. వారికి తన మంచి సంతృప్తి కలుగకపోతే ఢిల్లీ అధిష్ఠాన వర్గంవద్దకు వెళ్ళవచ్చునని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో 167 మంది కాంగ్రెసు సభ్యులు ఎన్నుకోబడ్డారని, తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని 175 కు పెంచుకుందని ఆయన అన్నారు. అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ప్రారంభం అయ్యేముందు మూడవ తేదీన ఎనిమిదిమంది సభ్యులు కాంగ్రెసులో చేరారని ఆయన అన్నారు. అసెంబ్లీలో 36 మంది కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షంతో చేతులుకలుపుకున్నట్టు పత్రికటించడంతో ప్రస్తుత సంక్షోభం ప్రారంభమైందని ఆయన అన్నారు. దాంతో సంయుక్త విధాయక దళ్ తన బలాన్ని 155 కు పెంచుకుందని ఆయన అన్నారు.

కాంగ్రెసు టిక్కెట్టుమీద ఎన్నుకోబడిన కొందరు సభ్యులు ప్రజలను మోసగించి ప్రతిపక్షాలలో చేరివున్నపుడు వారిని, ప్రతిపక్షాలనుకూడ సర్వాధికారాలుగల ప్రజలముందుకు వెళ్ళేటట్టు చేయాలని శ్రీ మిశ్రా అన్నారు.

అసెంబ్లీని వాయిదావేసి తిరిగి సమావేశపరచేలోపుగా కాంగ్రెసునుంచి బయటకు పోయినవారిని తిరిగి కాంగ్రెసులోకి తీసుకురావడానికి ఏమైనా బేరాలు జరిగాయా అన్న ప్రశ్నకు సమాధానంగా, తనమట్టుకు తాను ఢిల్లీలో కాంగ్రెసు నుంచి విడిపోయినవారిని ఎవ్వరినీ కలుసుకోలేదని శ్రీమిశ్రా అన్నారు. భోపాల్‌లో కూడా అటువంటి బేరాలు పెట్టాలనే ఉద్దేశం తన తెంతమాత్రం లేదని ఆయన అన్నారు.

కాంగ్రెసు నుంచి బయటకు వెళ్ళినవారికి నిజంగా స్వేచ్ఛ వుంటే వారు పరిస్థితులను పరిశీలించి, తిరిగి కాంగ్రెసులో చేరగలరని శ్రీ మిశ్రా అన్నారు. వారికి వాస్తవమైన ఇబ్బందులేమైనా వుంటే తగిన సమయంలో వాటిని పరిష్కరించడానికి తాను సిద్ధంగా వున్నట్టు శ్రీ మిశ్రా అన్నారు. వారికి తన మంచి సంతృప్తి కలుగకపోతే ఢిల్లీ అధిష్ఠాన వర్గంవద్దకు వెళ్ళవచ్చునని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ విధానసభలో ముష్టియుద్ధం

అరగంటపాటు సభ వాయిదా

లక్నో, జులై 25— ఉత్తర ప్రదేశ్ విధానసభలో నేటి మధ్యాహ్నం చెలరేగిన గందరగోళ పరిస్థితుల దృష్ట్యా ఒక అరగంటపాటు సభను వాయిదా వేశారు.

ఇరిగేషన్ పద్దుపై కాంగ్రెసు సభ్యులు కోత తీర్మానాన్ని ప్రతిపాదించి, దాని పై ఓటింగ్ తీసుకోవాలని పట్టుబట్టడంతో గందరగోళం ప్రారంభమైంది.

ఆ సమ్మెట కొంతమంది సంయుక్త విధాయక దళ్ సభ్యులు, కాంగ్రెసు సభ్యుల మధ్య వాగ్వివాదం ప్రారంభమైంది. చివరకు అది ముష్టియుద్ధంగా పరిణమించింది. ఈ సందర్భంలో ఒకరిపై ఒకరు చెప్పులు విసరుకోడానికి వాటిని బయటకు తీశారు. దాంతో స్పీకర్ సభను అరగంటపాటు వాయిదా వేశారు.

అధికారపక్షం అయిన సంయుక్త విధాయకదళ్, కాంగ్రెసు వాళ్లు రెండూ పేదలకోసం తీర్మానంపై తటస్థ సభ్యుల బలాన్ని పేకరించడంపై దృష్టి కేంద్రీకరించాయి.

సంయుక్త విధాయక దళ్ సభ్యుడు శ్రీ అశ్వినీకుమార్ తటస్థ సభ్యుల మద్దతును పేకరించడానికి వెళ్ళి నప్పుడు కాంగ్రెసు సభ్యులు అయన్ని నెట్టారు. దీంతో అధికార పార్టీ సభ్యులు రంగంలో దిగారు.

ప్రస్తుతం జరుగుతున్న విధానసభ సమావేశంలో కాంగ్రెసు ప్రతిపక్షం ఓటింగ్ జరపాలని ఒత్తిడి చేయడం ఇదే మొదటిసారి అని తెలుసున్నది.

లోకంతీరు

"పాలూ, పంచదారా ఎలాగూ దొరకడంలేదుకనక, దొరల పద్ధతిలో బ్లాక్ కాఫీ అలవాటు చేసుకుందామా?"

15 పంచదార మిల్లులు మూతపడే అవకాశం

చక్కెరకంట్రోలు రద్దు, చెరకుధర విషయమై త్వరలో నిర్ణయం : లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, జులై 25—

వచ్చే చెరకును ఆడించే కాలంలో ఆరు చెరకు ఫ్యాక్టరీలు మూతపడవచ్చని, చెరకు సరిగా లభ్యంకాక ఇంకొక తొమ్మిది ఫ్యాక్టరీలను మూసివేసే ఉద్దేశ్యం ఉన్నట్టు తెలుస్తున్నదని ఆహార వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎపి షిండే నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలన్నీ మూతపడితే 11 వేల మంది కార్మికులు నిరుద్యోగులవుతారు.

శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ షిండే పై సమాచారాన్ని తెలిపారు. రాష్ట్రాలనుంచి అందిన సమాచారాన్నిబట్టి మధ్యప్రదేశ్‌లో ఐదు చెరకు ఫ్యాక్టరీలు, మహారాష్ట్రలో ఒక ఫ్యాక్టరీ మూసివేయవచ్చు. దక్షిణ బీహారులో, ఉత్తర బీహారులో ఐదు ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితిలో ఉన్నాయి.

సంవదారకు సంబంధించిన ప్రభుత్వ విధానం పూర్తిగా పరిశీలనలో ఉన్నదనీ సంవదారపై కంట్రోలు తొలగింపు చెరకుని ధరలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తుదన్న త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకోనడం సంభవమని ఈ సందర్భంగా వేసిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

చెరకు ఆడించేకాలం ప్రారంభం కాకముందే ప్రభుత్వం చెరకుధర హెచ్చింపు గురించి నిర్ణయాన్నిప్రకటించదలుస్తున్నదని వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఏంచదాల లభ్యంకావడంలేదని ఎక్కువ ధరలకు కొనవలసివస్తున్నదని సభ్యులు ఫిర్యాదు చేయగా రాష్ట్రాలకు కేంద్రం సంవదారను సరఫరా చేస్తుంతగా నిర్ణీత ధరలకు ప్రజలకు ఎందుకు అందుబాటులో వుంచడంలేదని తమకు ఇదిదుర్యూహ్యంగా వున్నదని ఆయన అన్నారు.

సంవదార పెద్ద మొత్తాలలో బ్లాక్ మార్కెట్‌లోకి పోయిందన్న కొందరు సభ్యుల వాదన సరికాదని శ్రీ షిండే అన్నారు.

ఆహార ధాన్యాల దిగుమతులు

ఎగుమతి చేసుకునే ఆహార ధాన్యాల రవాణా బాడీల ధరలు రూపాయ విలువ తగ్గింపునకు పూర్వం ఐదు నెలలో దు. 159.73 కోట్లు ఉండగా ఆ తర్వాత ఐదు నెలలో దు 220.14 కోటులయిందని ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ షిండే తెలిపారు.

ఈ పెరుగుదల రూపాయివిలువ తగ్గింపు వల్లను అంతర్జాతీయ ధరలుపెరుగుటవల్లనని ఆయనమనవించారు. క్రితం సంవత్సరం ఒక కోటినాలుగులక్షల టన్నులఆహారధాన్యాలుదిగుమతి చేసుకోనబడినవి. ఈ సంవత్సరం 95 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోనబడతాయని శ్రీ షిండే తెలిపారు.

సబ్సిడీ ధరలకు ఆహారధాన్యాల విక్రయం

ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రస్తుతం అవకాశం లేదని శ్రీ వి. వి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 25—

రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాలలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులుకాని, కార్మికులుకాని అమ్మే ఆహారధాన్యాల ధరలకు సబ్సిడీలు ఇచ్చే అవకాశంలేదని ఆహారమంత్రి శ్రీ వి. వి. రాజు నేడు శాసనసభలో చెప్పారు.

సైదాబాదు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాల సుబ్బయ్య చేశారు.

ఆహారధాన్యాల ధరలకు సబ్సిడీలు ఇవ్వడంవల్ల అన్యాయ అవినీతి వ్యయమౌతుందనీ, ధరలింతేంత పరిధిలో ప్రయత్నం రాష్ట్రం లేదనీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం చాలా క్లిష్టంగా వున్నదని మంత్రి చెప్పారు. ఇంతే కాక ఇటువంటి పథకానికి కేంద్రం నుంచి అనుకూలంగా లేవన్నారు.

శ్రీ పాల గుప్పయ్య మరి ఇరుదు చేసిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, రేషనింగ్ ప్రాంతాలలో ముతక బియ్యానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరలు, మద్రాసులో ప్రకటించిన మధ్యేమార్గంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఇంచుమించు ఒకే విధంగా వున్నదని తెలిపారు.

రేషనింగ్‌ను ఇతర పట్టణాలకు విస్తరింప చేయడం గ్రామాలను బట్టి వుంటుందని మంత్రి తెలియచేశారు.

ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

చౌక ధరల దుకాణాలు

శ్రీ ఎం. ఎ. రాఘవరావు వేసిన అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, బియ్యం కొరతవున్న ప్రదేశాలన్నింటిలో తగినంత సంఖ్యలో చౌక ధరల దుకాణాలను స్థాపించవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశామని రెవిన్యూమంత్రి వి. వి. రాజు నేడు అసెంబ్లీలో శ్రీ సత్యనారాయణరాజు అడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ ప్రాంతాలలో మిరపకాయ, జీడిపప్పు, మామిడి పండ్లు పండుతున్నట్టు, వీటిని 9000 రూపాయల వరకు సేకరించి పంపుతుందని అందనా చేసినట్టు ఆయన చెప్పారు.

తక్కువ బట్టలు, రసాయనికపు ఎరువుల మంజూరు, ఇరిగేషన్ చెరువులకు పనిలో గుండ్లు పూర్తయ్యే వరకు వున్నట్టు కూడా మంత్రి తెలియచేశారు.

కృష్ణాజిల్లా నిమ్మకూరులోని హరిజన ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయినవారికి 10 రూపాయల వంతున ఇవ్వడమే, అవసరమైతే ఆర్థిక సహాయం చేయాలని కలెక్టరును ఆదేశించినట్టు శ్రీమతి మరియమ్మ కుమారికి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

వారందరూ పేదవారేకనుక కనీసం ప్రతి కుటుంబానికి అదనంగా 20 రూపాయలన్నా ఇవ్వాలని ఆ సభ్యురాలు విజ్ఞప్తి చేశారు.

బియ్యం మిల్లు స్థాపకుడు తన పూర్వపు విధానాన్ని ప్రభుత్వం మార్చుకొన్నదనీ, ఇప్పుడు ప్రయివేట్ రంగంలో బియ్యం మిల్లుల స్థాపనకు కూడా లైసెన్సులు ప్రభుత్వం ఇవ్వనున్నదనీ.

శ్రీ పి. వి. జి. రాజు వేసిన ప్రశ్నకు సివిల్ సప్లయీస్ మంత్రి శ్రీ వి. వి. రాజు ఇచ్చిన జవాబును బట్టి పై విషయం తేలుతున్నది.

బియ్యం మిల్లుల స్థాపకుడు పెట్టుకున్న దరఖాస్తుల నన్నింటినీ పరిశీలించనందుగా ఇప్పుడు ఉత్తర్వులు జారీచేసినట్టు మంత్రి తెలిపారు.

రంగాపురప్రాంతంలో వడగండ్ల వానవల్ల విపరీత నష్టం

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 25—

పశ్చిమ గోదావరి, చింతలపూడి తాలూకాలలో రంగాపురం తదితర ప్రాంతాలలో వడగండ్ల వానకు గురైన వారికి 4110 రూపాయలు నష్టపరిహారం చేశామని రెవిన్యూమంత్రి వి. వి. రాజు నేడు అసెంబ్లీలో శ్రీ సత్యనారాయణరాజు అడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ ప్రాంతాలలో మిరప, పొగాకు, జీడిమామిడి, మామిడి పండ్లు పండుతున్నట్టు, వీటిలో 9000 రూపాయల వరకు నష్టం జరిగి వుండవచ్చని అందనా చేసినట్టు ఆయన చెప్పారు.

తక్కువ బట్టలు, రసాయనికపు ఎరువుల మంజూరు, ఇరిగేషన్ చెరువులకు పనిలో గుండ్లు పూర్తయ్యే వరకు వున్నట్టు కూడా మంత్రి తెలియచేశారు.

జిల్లా, బ్లాకుస్థాయిలలో సమాచార కేంద్రాలు

స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం : అసెంబ్లీలో మంత్రి శ్రీ లక్ష్మణ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్, జులై 25—

ప్రతి జిల్లా, బ్లాకు స్థాయిలలో సమాచార కేంద్రాలను విద్యార్థులు కాని, కార్మికులుకాని అధిక సంఖ్యలో వుండే ప్రాంతాలలో సంక్షేమ కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు శాసన సభలో ప్రకటించారు

తమ శాఖ పద్దులపై నిన్న జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, ఈ శాఖను పునరుజ్జీవితంచేసి ప్రజలకు మరింత సన్నిహితంగాను, ప్రభుత్వానికి మరింత ఉపయుక్తంగాను వుండేటట్టు రూపొందించడమే పునర్వ్యవస్థీకరణ ఉద్దేశ్యమని అన్నారు.

తమ ప్రసంగ భాగాలు కొన్నింటిని ఇంగ్లీషులో అప్పుడప్పుడు చదువుతూ సమారు ఇరవై నిమిషాలు తెలుగులో ప్రసంగించిన మంత్రి తమ శాఖ ధ్యేయాలను, ఉద్దేశ్యాలను వివరించారు.

హరిదాసులు, కళాకారులు మొదలైన స్థానిక ప్రతిభావంతుల శక్తి సామర్థ్యాలను సక్రమంగా ఉపయోగించుకోవడం, మహిళలు, యువకులు అల్పసంఖ్యాక వర్గాల వారి సంఘాలలో సమిహిత సంబంధం పెట్టుకొని వారి సాధక బాధకాలు తెలుసుకొని తగు విధంగా సహాయ పడడం కూడా తమ శాఖ కార్యక్రమాలలో భాగమని మంత్రి చెప్పారు.

పత్రికలకు ఇకముందు ప్రకటనలు విడుదల చేయడం (డిస్‌ప్లే అడ్వర్టయిజ్‌మెంట్స్) పత్రికలు అడిగినప్పుడు కాక ప్రభుత్వం ఇవ్వదలచుకొన్నప్పుడు ఏదైనా సందర్భాన్ని పురస్కరించుకొని ఇవ్వడం జరగగలదని మంత్రి అన్నారు.

పత్రికల స్థాయి పడిపోయింది

పత్రికలు పూర్వ స్థాయిలో ఈ నాడు లేవని శ్రీ గోపాలకృష్ణయ్య వెలిబుచ్చిన అభిప్రాయానికి అభినందిస్తూ, ఇందుకు అనేక కారణాలు కలవని వివరిస్తూ, అవి ఎలా వుండాలో ఉద్బోధిస్తూ మంత్రి ఆంగ్ల భాషలో కొంత ఉపన్యాసభాగం చదివారు.

మంత్రి తమ ప్రసంగం చదువుతున్నారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అభ్యంతరం తెలిపారు.

మనకు అనేక రాజకీయపార్టీలు, గ్రూపులు వున్నవి. ఈ సంఘాలు, సంస్థలలో వున్నవి పెక్కు మందికి అనేక పత్రికలతో ప్రత్యక్ష సంబంధం కాని తోడ్పాటుకాని, వారిప్రభావం

(మిగతా 3 వ పేజీలో)

సంయుక్తదళ్‌లో మరొక కాంగ్రెసు శాసనసభ్యుని చేరిక

ఇండ్వా (మధ్యప్రదేశ్) జులై 25—

మధ్యప్రదేశ్ ఇండ్వా జిల్లా హర్సుద్ నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి కాంగ్రెసు టిక్కెట్టుమీద ఎన్నికైన శ్రీ కాశీదరణ్‌సకర్ గాయన్ నేడొక ప్రకటనచేస్తూ తాను కూడా గతవారం కాంగ్రెసును వదలివెళ్ళినవారితో చేరగలనని ప్రకటించారు.

వారితోపాటు సంయుక్త విధాయక దళ్‌ను సమర్థించగలనని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

మధ్యంతర ఎన్నికలకు మిశ్రా అనుయాయుల విముఖత

న్యూఢిల్లీ, జులై 25— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా అనుయాయులలో ఒక వర్గం మధ్యంతర ఎన్నికలకు మక్కువగా లేరని తెలుస్తున్నది. వీరిలో కొందరు మంత్రులు కూడా వున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, జులై 25— అనారోగ్యంగా వుండి మద్రాసులో చికిత్స పొందుతున్న హోం శాఖ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ప్రస్తుత సమావేశాలకు హాజరు కాకుండా వుండడానికి రాష్ట్ర శాసనసభ నేడు ఏకగ్రీవంగా అనుమతించింది.

ప్రభుత్వ పక్షం చీఫ్ విప్ శ్రీ పాగి సూర్యనారాయణరాజు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇంక్రిమెంట్లలో హెచ్చింపులు

అసెంబ్లీకి పేకమిషన్ నివేదిక సమర్పణ

ప్రారంభ వేతనాలలో మార్పులు వుండక పోవచ్చునట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 25—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన పే కమిషన్ కొత్త జీతం స్కేల్స్‌ను సిఫారసు చేసింది. వీరి సిఫారసుల ప్రకారం ఉద్యోగుల అసలు వేతనంలో మార్పువుండదు ఇంక్రిమెంట్స్ మొత్తంలోను, గరిష్ఠ పరిమితిలోను అభివృద్ధివున్నది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. డి. కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటైన ఈ పే కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నిన్న తన నివేదికను సమర్పించింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నివేదిక నకలును నేడు సభకు అందజేశారు.

ఈ పేకమిషన్ దాదాపు అరటాపు మైజులో 2000 పేజీలవరకు వుంది. ఈ కమిషనును 1965 లో ఏర్పాటుచేశారు.

ఇప్పుడు అందజేసిన నివేదిక ప్రభుత్వోద్యోగుల జీతాల స్కేళ్లకు సంబంధించినది మాత్రమేనని, స్థానిక సంస్థల వుద్యోగుల ఉద్యోగ సంబంధములు, పే స్కేళ్లకు సంబంధించిన నివేదిక అరు మాసాల తర్వాత అందజేయబడగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కేంద్రం స్కేల్ ప్రకారం కరవుభత్యాన్ని ఇచ్చినందున, జీవన పరిస్థితులను అనుగుణంగా ఈ మార్పు జరిగినట్టు కమిషన్ అభిప్రాయపడింది.

గజేంద్ర గడ్కర్ కమిషన్ సూచించిన కరవుభత్యాన్ని కూడా అసలు జరపాలని పే కమిషన్ సిఫారసు చేసింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతనం స్కేల్స్ 1957-59 లో స్థిరీకరించబడ్డాయి.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల వేతన వ్యవస్థను కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి నాయకత్వాన ఏర్పాటైన పే కమిటీ 1958 లో నిర్ణయించింది.

తన సిఫారసులను చేసే సందర్భంలో

(మిగతా 3 వ పేజీలో)

ఇండియాకు ఆస్ట్రేలియా కానుక

150 వేలటన్నుల గోధుమ

న్యూఢిల్లీ, జులై 25— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియాకు ఒక లక్షయాభై వేలటన్నుల గోధుమను కానుకగా పంపడానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం నిశ్చయించినట్టు నేడు లోకసభలో ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించారు.

సభ్యులు మంత్రి ప్రకటన పట్ల హర్షం వెలిబుచ్చారు.

అనావృష్టివల్ల, ఇతర ప్రకృతి వైపరీత్యాలవల్లఉత్పన్నమైన ప్రస్తుతపరిస్థితినిఅధిగమించడంలో మనకు ఉదారంగా తోడ్పడుతున్నందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తరపున మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ కృతజ్ఞతలు తెలిపారు.

గుజరాత్ అసెంబ్లీలో సహకార శాఖ ఉపమంత్రి చర్చలో తోడ్పాటు కలిగించుకున్నందుకు విరసవగా జులై 24వ తేదీన ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసినట్టు అహ్మదాబాద్ వార్త.

1967 జులై 26 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆషాఢ బహుళ పంచమి
పంచమి రా॥ 11.32 పూర్వాభాద్ర వ 11.56
వర్జ్యం॥ రా॥ 10.30 నుంచి 12.16 వరకు

1967 జులై 27 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆషాఢ బహుళ షష్ఠి
షష్ఠి॥ రా॥ 1.28 ఉత్తరాభాద్ర ఉ॥ 2.23
వర్జ్యం॥ రా॥ 3.40 నుంచి 5.27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

మధ్యప్రదేశ్ రాజకీయ పరిస్థితిని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చర్చించింది. కాని, తనకు తానుగా ఎట్టి నిర్ణయానికి అది రాలేక పోయింది. ఆ నిర్ణయాని చేసే బాధ్యతను తిరిగి ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాకే అప్పగించింది ఇది విచిత్రమైన పరిణామమే.

పార్లమెంటరీ బోర్డులోనే ఏకాభిప్రాయం లేదనడానికి, అసలు స్పష్టమైన ఏ అభిప్రాయం లేదనడానికి ఇంతకంటె వేరే నిదర్శనం అక్కర లేదు. ఎటువచ్చి ఎటుపోయినా బాధ్యత తనపై లేకుండా చేసుకొనాలని పార్లమెంటరీ బోర్డు భావించివుండవచ్చు. శ్రీ మిశ్రా కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించి మరీ ఏదైనా నిర్ణయానికి రావాలని ఆదేశించారనుకోండి. కాని, ఇది నామమాత్రంగా చేసిన ఆదేశమే కావచ్చు. కాంగ్రెసు అధ్యక్షుడు కూడా పార్లమెంటరీబోర్డు వలెనే నిర్ణయాధికారాన్ని శ్రీ మిశ్రాకే తిరిగి అప్పగించవచ్చుకదా?

ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఇప్పటి వరకు వెల్లడించిన అభిప్రాయాలనుబట్టి ఆయన చేయబోయే నిర్ణయం రహస్యం కాదు. అసెంబ్లీని తిరిగి సమావేశం చేస్తున్నారు. ఈలోగా పార్టీకి రాజీనామా ఇచ్చినవారిని తిరిగి రప్పించడానికి ప్రయత్నాలు జరుగుతాయి. తనకు మెజారిటీ వున్నట్టు తేలితే శ్రీ మిశ్రా అసెంబ్లిని కొనసాగింపజేస్తారు. లేదా. దాన్ని రద్దుచేసి, తిరిగి ఎన్నికలు జరిపించవలసిందిగా గవర్నరుకు సలహా ఇస్తారు.

ముఖ్యమంత్రి సలహాను గవర్నరు పాటించడమే రాజ్యాంగబద్ధమని కేంద్ర నాయకత్వం తిరిగి తిరిగి నొక్కి చెబుతున్నది కనుక, శ్రీ మిశ్రా కోరిన పక్షంలో మధ్యప్రదేశ్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగే అవకాశం కలదన్నమాట.

జనరల్ ఎన్నికలు జరిగిన సుమారు అయిదు నెలలకే ఒక రాష్ట్ర శాసనసభ రద్దు కావలసి రావడం ఏమంత ప్రతిష్ఠాకరమైన విషయం కాదు. అంతేకాక, మధ్యప్రదేశ్ పరిణామాల ప్రభావం ఇతర రాష్ట్రాలపై పడకుండా పోదు. యు. పి., బీహార్, హర్యానా, పంజాబ్ మొదలైన కొన్ని రాష్ట్రాలలోకూడా పరిస్థితి పెద్దగా సుస్థిరంగాలేదు. అసలు ఇండియాలో చాలా రాష్ట్రాలలో ఎప్పుడేమి పరిణామం సంభవించినా ఆశ్చర్యపడనక్కరలేని విధంగా పరిస్థితి వుంటున్నది. అయినప్పుడు, మరొకసారి జనరల్ ఎన్నికలంత భారీస్థాయిలో మధ్యంతరపు ఎన్నికలు జరుగబోతాయా? ఒక వేళ అట్టి పరిస్థితులువస్తే కేంద్ర నాయకత్వం ఎట్టి నిర్ణయాలకు వస్తుంది? ఒక రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలను సమ్మతించి, మిగతా చోట్ల నిరాకరించడానికి వీలులేదుకదా?

ఇటీవల మే మొక సంపాదకీయంలో సూచించినట్లు, ఒకవేళ శ్రీ మిశ్రా ప్రభుత్వానికి ఓటమి సంభవిస్తే, ప్రతిపక్షం మంత్రివర్గాన్ని నిర్మించగలదేమో కనుగొనడం న్యాయంకాదా? ఏ పక్షానికి మెజారిటిలేని పరిస్థితిలో, సుస్థిర ప్రభుత్వం మరి సాధ్యంకాని పరిస్థితిలోమాత్రమే మధ్యంతరం ఎన్నికలు జరిపడం సబబుకాదా?

ఒక పొలిటికల్ టిక్కెట్‌పై ఎన్నికై మధ్యలో మరొకపార్టీకి మారడం అక్రమమనడం తేలికే, ఈ విధంగా పార్టీనుంచి పార్టీకి మారడం అన్ని రాజకీయ పక్షాలలోను జరుగుతున్నది, ఈ పద్ధతిని అరికట్టడానికి అన్ని రాజకీయపక్షాలు కలిసికట్టుగా ఒక ఒప్పందానికి రావాలి. అంతేకాని, ఎప్పటికప్పుడు పార్టీల బలాబలాలు మారినప్పుడల్లా ఎన్నికలు జరిపించడానికి నిశ్చయిస్తే దానికి మరి అంతుండదు.

మధ్యప్రదేశ్‌లో శ్రీ మిశ్రా కోరుతున్న విధంగా ఎన్నికలు జరిపితే మాత్రం విడ్డూరం గానే వుంటుంది. యు.పి., హర్యానా, రాజస్థాన్ మొదలైనచోట్ల అనుసరించిన పద్ధతికి, దీనికి తేడావస్తుంది. ఒకచోట ఒకపద్ధతి, మరొకచోట మరొక పద్ధతి అనుసరిస్తే మాత్రం అది మంచి సంప్రదాయంగా పరిగణించడానికి వీలులేదు. కేవలం ఒక వ్యక్తి ప్రాబల్యానికి కేంద్ర నాయకత్వం లోబడి వ్యవహరించినట్టు దానికి అర్థం చెప్పుకోవలసివస్తుంది. కేంద్రం ఈ విధమైన దుర్బలస్థితిలో వుండడం దేశానికి శ్రేయస్కరమైన విషయం కాదు.

అమెరికన్ ఆయుధ సామగ్రి

ఆయుధాల సహాయం విషయంలో అమెరికా ప్రభుత్వం తన మాటను తానే నిలబెట్టుకోలేని పరిస్థితిలో ఎందుకు పడుతున్నదో తెలియదు. అది బహిరంగంగా చేసే ప్రకటనలు, విధించే నిషేధాలు, ఇచ్చే వాగ్దానాలు ఒకరకంగా వుంటాయి. యథార్థంగాజరిగేది మరొక విధంగా వుంటుంది.

పాకిస్తాన్‌కు కొన్ని వందలకోట రూపాయల ఖరీదుచేసే ఆయుధ సామగ్రిని అమెరికా సహాయంచేసింది. ఈ సహాయంపట్ల ఇండియా ఆందోళన వెల్లడించగా, తమ ఆయుధసహాయం కమ్యూనిస్టు దేశాల దురాక్రమణ నుంచి పాకిస్తాన్‌ను రక్షించడానికేనని, ఇండియాకు తమ ఆయుధాల నుంచి ఎట్టి భయంలేదని అమెరికా హామీ నిచ్చింది.

కాని, యథార్థంగా జరిగింది ఇందుకు విరుద్ధం. పాకిస్తాన్ కమ్యూనిస్టు దేశమైన చైనాతో చేతులు కలిపింది. ఇండియాపై రెండు సార్లు దురాక్రమణకు సిద్ధపడింది. ఈ దురాక్రమణ యత్నాలలో అమెరికన్ ఆయుధాలను యథేచ్ఛ ప్రయోగించింది. పాకిస్తాన్ తా మిచ్చిన ఆయుధాలను వాడుతున్నట్టు దాఖలాలు లేవని అమెరికా మొదట తప్పుకోజూచినా, చివరకు తమ ఆయుధ సహాయం దుర్వినియోగమైనట్టు ఒప్పుకొనక తప్పలేదు

1965లో ఇండో-పాక్ యుద్ధం తర్వాత అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని నిలిపివేసింది. అయితే, పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాలు అందకుండాపోవడంలేదు. కెనడాలో తయారైన అమెరికన్ సేబర్‌జెట్ ఫైటర్లు పశ్చిమ జర్మనీనుంచి ఇరాన్‌ద్వారా పాకిస్తాన్‌కు సుమారు 90 వరకు అందినట్టు ఇదివరలోనే ఒక వార్త పొక్కింది. ఈ వార్తలో నిజం లేదని, ఆ విమానాలు కేవలం మరమ్మతుల కోసం ఇరాన్‌నుంచి పాకిస్తాన్‌కు వెళ్ళినవని ఇందులో సంబంధంగల వివిధ రాజ్యాలు రకరకాలుగా అప్పటిలో బుకాయించాయి. అయితే, ఇప్పుడు పశ్చిమ జర్మనీనుంచి పాకిస్తాన్‌కు ఇరాన్‌ద్వారా విమానాలు అందినమాట వాస్తవమని మొన్న అమెరికన్ సెనెట్ విదేశ సంబంధాల ఉపసంఘం చేసిన దర్యాప్తులో ధ్రువపడింది.

ఇంతేకాదు; అమెరికా ఇదివరలో పశ్చిమ జర్మనీకి ఇచ్చిన కొన్ని వందల టాంకులు కూడా పాకిస్తాన్‌కు అందచేయడానికి రహస్య ప్రయత్నాలు జరుగుతున్నవట. ఇది కూడా పై దర్యాప్తులోనే వెల్లడైంది.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయరాదన్న తమ నిషేధం ఈ విధంగా భగ్నమవుతుండగా అమెరికా తన ప్రమేయం ఏమీ లేనట్టు వూరుకుంటుందా? లేక తన హామీలను, వాగ్దానాలను నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటుందా? కిమిన్నస్తిగా వూరుకోవడం జరిగితే అది మరే వాగ్దానాలు చేసినా వాటికి విలువ ఇవ్వడం మరి సాధ్యమా?

ఆదివారం

క్రైస్తవుల నమ్మకం ప్రకారం దేవుడు ఆరు రోజులలో ప్రపంచాన్ని సృష్టించి ఏడవ రోజున విశ్రాంతి తీసుకున్నాడట. దేవునికే ఒక రోజు విశ్రాంతి అవసరమైతే మానవులకు అక్కరలేదా? అందుకే, ఆదివారం విశ్రాంతి దినంగా ఒక సంప్రదాయం వచ్చినట్టుంది.

ఈ సంప్రదాయాన్ని కఠినంగా అమలు జరపాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దేశమైతే మంచిదేకాని, అన్ని వ్యాపార సంస్థలకు ఒకే రోజును సెలవుదినంగా నిర్ణయించడం భావ్యం కాదేమో.

ముఖ్యంగా క్షౌరశాలలకు ఆదివారాన్ని సెలవుగా నిర్ణయిస్తే చాలా చిక్కు. ఇతర దినాలలో గడ్డం గీసుకొనడానికే చాలామందికి తీరిక చిక్కదు. ఇక కేశ సంస్కారం మాట తలపెట్టడానికే వీలులేదు.

ఈ నిబంధన క్షౌరశాలలకు కూడా నిర్బంధంచేస్తే రాష్ట్రంలో "తలకుమాసిన" వాళ్ళు ఇంకా పెరిగిపోతారు. తిరుపతి మొక్కుల వారెవరో, తదితరు లెవరో కనుక్కోవడం కష్టమైపోతుంది. దొరతనంవారు పునరాలోచన చేయడం మంచిది.

"నీవు నేర్చిన విద్యయే..."

ఆయిదు నెలల క్రితం తన ప్రజా స్వామ్యానికి జనరల్ ఎన్నికల రూపంలో పెట్టిన పరీక్షలో ఇండియా జయప్రదంగా నెగ్గింది. నాల్గవ జనరల్ ఎన్నికలు పేర్కొగా జరగడంవల్ల ఇండియా ప్రపంచ దేశాల మన్ననలు పొందింది. ఎన్ని అవరోధాలు ఎదురైనా భారతీయ ప్రజాస్వామ్యం కుదురుకున్నదని ప్రపంచ దేశాలవారు ప్రశంసించారు. మనదేశంలో ప్రజాస్వామ్యం జయప్రదం కావడంవల్ల సందేహాలు వెలిబుచ్చినవారు తగ్గారు.

కాని, జనరల్ ఎన్నికలు ముగిసి నాలుగు నెలలైనా కాలేదు. ఇప్పుడు భారతీయ ప్రజాస్వామ్యం భవిష్యత్తు పట్ల చాలా మందికి ఆందోళన కలుగుతున్నది. రాజకీయ అవినీతివల్లను, కార్యకర్తలలో అవకాశవాదంవల్లను స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ కని విని ఎరుగని రీతిని నేడు మన ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడింది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య మంటే పార్టీ వర్గపై ఆధారపడిన సభ్య ప్రభుత్వం. కొన్ని సంప్రదాయాలు, సూత్రాలు ఆధారంగా దాన్ని నడపవలసి వుంటుంది. కాని, నేడు మనం చూస్తున్నది అట్టి సంప్రదాయాలు, సూత్రాల హత్య; పార్టీ వర్గత ఏర్పడ్డం. ప్రజాసేవ కంటె, పార్టీ కంటె స్వార్థమే పరమార్థంగా పరిగణించబడుతున్నది. పార్టీ మార్పు డబ్బే నేడు ఘనతగా భావించబడుతున్నది. ఈ వ్యాధి ఇప్పటి వరకు యు. పి., హరియానా, రాజస్థాన్, పంజాబ్‌లకు ప్రాకింది. మొన్న కొత్తగా మధ్యప్రదేశ్‌కు కూడా పట్టుకుంది. ఇంకా ఏయే రాష్ట్రాలకు సోకుతుందో తెలియదు.

ఏదారకరమైన విషయమేమంటే, గాంధీ-నెహ్రూల కాంగ్రెసు కూడా సక్రమంగా వ్యవహరించలేక పోతున్నది. ఇతర పార్టీల శాసన సభ్యులు తమ పార్టీల నుంచి వస్త్ర చేదుకొనడానికి సిద్ధంగా వున్నట్టు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఇటీవల తీర్మానించింది. ఈ సందర్భంలో 1963లో చేసిన తీర్మానం చాలా బాగున్నది. దాన్ని అంటి పెట్టుకుని వుంటే అది మన ప్రజాస్వామ్యాన్ని బలపరచి వుండేది. అప్పుడు చేసిన తీర్మానం ఏకారం"ఏఇతర రాజకీయ పక్షం శాసన సభ్యుడైనా కాంగ్రెసులోకి రాదలచుకుంటే అతడు తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెసు టిక్కెట్టుపై పోటీ చేయడానికి అంగీకరించాలి".

అయితే, మొన్న ప్రతిపక్షాల విషయంలో పరిస్థితి అప్పటి తీర్మానం పట్ల లెక్కచేయనంతమంది లేనప్పుడు ఆకస్మికంగా చేయబడింది కాదు. అదు నెలల పాటు దర్పాలు, సమాలోచనలు జరిగిన పిదప ఈ తీర్మానం ఆమోదించబడింది. దీని ఇతర పార్టీల శాసన సభ్యులు కాంగ్రెసులో చేరే విషయమై కొన్ని సూత్రాలను నిర్వచించడానికి ఒక కమిటీని నియమించాలని ఇప్పటి కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీ శ్యామానందన్ మిశ్రా 1963 ఏప్రిలలో ఒక తీర్మానాన్ని ఏ.ఐ.సి.సి.లో ప్రతిపాదించాడు. ఈ తీర్మానం ఆమోదించబడింది. దానిప్రకారం అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మే నెలలో ఒకకమిటీని నియమించాడు. దాంలో ఇందిరా గాంధి, ఎన్. కె పాటిల్, అతుల్యఘోష్, ఏ. సుబ్రహ్మణ్యం, కె.కె. షా సభ్యులు. ఈ కమిటీ సమావేశాలకు శ్రీ ఝూర్జీ దేశాయి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ మిశ్రాలను ఆహ్వానిస్తూ వుండాలని కూడా నిర్ణయించబడింది. ఈ కమిటీ తన నివేదికను ఆక్టోబరులో సమర్పించింది. ఈ కమిటీ తన నివేదికలో కొన్ని మినహాయింపులు చేసినదనడం విప్పుదేహం. ఇండిపెండెంట్లు కాంగ్రెసుకు వ్యతిరేకంగా పాటిచేసి గెలుపొంది వున్నప్పటికీ, వారిని ప్రత్యేకంగా ఒక వరంగా పరిగణించాలని ఈ కమిటీ నివేదిక పేర్కొన్నది. కాంగ్రెసులో ఒక ఇండిపెండెంట్‌ను చేర్చుకోవాలని కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ, డి. సి. సి. ఎ. సి. సి. ల కార్యవర్గాలు సిఫారసు చేసిన తరువాత దాన్ని పార్లమెంటరీ బోర్డు పరిశీలించాలి ఈ నివేదికలో పేర్కొనబడింది. శ్రీ లోక మోహతాతోసహా పెక్కుమంది ప్రజాసోషలిస్టులను కాంగ్రెసులో చేర్చుకోవచ్చునని వీరు ప్రత్యేకంగా సిఫారసు చేశారు. ఈ సిఫారసులు ఒకానొకప్పుడు ప్రముఖ సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ చూపిన మార్గానికి అనుగుణమే.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1948 లో ఆచార్య నరేంద్రదేవ్ ఇండియాలో పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే వుద్దేశంతో కొన్నిసూచనలు చేశారు. ఈసంగతి చాలా మందికి జ్ఞాపకం వుండదు. అప్పుడే సోషలిస్టులు కాంగ్రెసు నుంచి బైటికొలగి వేరే పార్టీని స్థాపించున్నారు. కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికైన సోషలిస్టు లందరు అ శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, తిరిగి ఎన్నిక కావాలని నరేంద్రదేవ్ సూచించారు. అప్పట్లో ఆచార్య నరేంద్రదేవ్ యు. పి. అసెంబ్లీ సభ్యుడు. ఆయన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇతర చోటకూడా చాలా మంది అలాగే చేశారు. కాని తమాషా ఏమంటే, ఉప ఎన్నికలు ఆచార్య నరేంద్రదేవ్ ఓడిపోయాడు. అలాగే మిగిలిన పద మూడు మంది శాసన సభ్యులు కూడా ఓడిపోయారు. ఏది ఎమైనా, దేశంలో ఒక ఉత్తమమైన సంప్రదాయం నెలకొంని బడింది.

మహాబలేశ్వర్ సమావేశం తీర్మానం

కొత్తగా సంపాదించిన అధికారంతో మత్తెక్కిన కాంగ్రెసుకు ఈ సంప్రదాయాలు పట్టవు. నరేంద్రదేవ్ నెలకొల్పిన సంప్రదాయం విస్మరించేయబడింది. 1953 లో శ్రీ ప్రకాశంగారిని కిరాన్ షడ్‌దూర్ ప్రజాపార్టీనుంచి వెలికి తీసుకువచ్చి కాంగ్రెసువారు ఆయనను ఆంధ్ర ముఖ్యమంత్రిని చేశారు. తరువాత ఈ ఎద్దరినే కాంగ్రెసు అనుసరిస్తూ వచ్చింది. పోతే 1962 ఎన్నికలకు ముందు మహారాష్ట్రలోని రాజకీయ పార్టీల వాడు. కాంగ్రెసుతో సహా. మహాబలేశ్వర్‌లో సమావేశమై రాజకీయ పక్షాల ప్రవర్తన నియమావళిని రూపొందించారు. ఎవరైనా పార్టీ మారితే శాసన సభ్యత్వానికి రాజీనామాచేసి, తిరిగి ఎన్నిక కావాలని ఆ సమావేశంలో అంగీకరించబడింది.

కాని, దీన్నికూడా ఆ తరువాత కాంగ్రెసు అమలు పరచలేదు. చివరికి 1963 అక్టోబరులో కాంగ్రెసు ఆమోదించిన తీర్మానం కూడా కాగితాల మీదనే వుండి పోయింది. ఇతర పార్టీలు, వర్గాల నుంచి వచ్చిన శాసనసభ్యులను, ఎమ్. పి. లను కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలు, పార్లమెంటరీ వర్గాలు సిఫారసు చేసిన తరువాత దాన్ని పార్లమెంటరీ బోర్డు పరిశీలించాలి. ఈ నివేదికలో పేర్కొనబడింది. శ్రీ లోక మోహతాతోసహా పెక్కుమంది ప్రజాసోషలిస్టులను కాంగ్రెసులో చేర్చుకోవచ్చునని వీరు ప్రత్యేకంగా సిఫారసు చేశారు. ఈ సిఫారసులు ఒకానొకప్పుడు ప్రముఖ సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ చూపిన మార్గానికి అనుగుణమే.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1948 లో ఆచార్య నరేంద్రదేవ్ ఇండియాలో పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే వుద్దేశంతో కొన్నిసూచనలు చేశారు. ఈసంగతి చాలా మందికి జ్ఞాపకం వుండదు. అప్పుడే సోషలిస్టులు కాంగ్రెసు నుంచి బైటికొలగి వేరే పార్టీని స్థాపించున్నారు. కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికైన సోషలిస్టు లందరు అ శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, తిరిగి ఎన్నిక కావాలని నరేంద్రదేవ్ సూచించారు. అప్పట్లో ఆచార్య నరేంద్రదేవ్ యు. పి. అసెంబ్లీ సభ్యుడు. ఆయన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇతర చోటకూడా చాలా మంది అలాగే చేశారు. కాని తమాషా ఏమంటే, ఉప ఎన్నికలు ఆచార్య నరేంద్రదేవ్ ఓడిపోయాడు. అలాగే మిగిలిన పద మూడు మంది శాసన సభ్యులు కూడా ఓడిపోయారు. ఏది ఎమైనా, దేశంలో ఒక ఉత్తమమైన సంప్రదాయం నెలకొంని బడింది.

ఇంద్రజిత్

పార్టీల పిరాయింపుకు కాంగ్రెసు చూపిన దారి

కాంగ్రెసుపార్టీ తరుఫున చేర్చుకుంటూనేవున్నాయి. అందువల్లనే, రాజస్థాన్‌లో కాంగ్రెసు లెజిస్లేటరి పార్టీ బలం 92 నుంచి 1018 పెరిగింది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో సంక్షోభం పారంభంకాకపూర్వం కాంగ్రెసుబలం 167నుంచి 175కి పెరిగింది. యు. పి. లో నలుగురు సభ్యులువచ్చి కాంగ్రెసులో చేరారు. పశ్చిమ బెంగాల్‌లో ముగ్గురు కాంగ్రెసులో చేరారు. కాని ఏ ఒక్క సందర్భంలో కూడా ఒక్క శాసనసభ్యుని అయినా తన సభ్యత్వానికి రాజీనామాచేసి తిరిగి పోటీ చేయమనడం జరగలేదు.

కాగా, ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తన పద్ధతుల సమరించుకొనడానికి చూస్తున్నది. 1963 ఇండిపెండెంట్లకు ప్రకటించిన విధానాన్ని కూడా అది ఇప్పుడు తిరస్కరిస్తున్నది వాస్తవ పరిస్థితులకు అనుగుణంగానే కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు వ్యవహరించింది అని చెప్పబడుతున్నది.

కాంగ్రెసునుంచి శాసన సభ్యులను అవతలి పార్టీలవారే తీసుకుపోతున్నందున కాంగ్రెసుకూడా ఇతర పార్టీలనుంచి శాసన సభ్యులను లాక్కుపోవలదని విరుచుకుపడడానికే తాను ఇలా చేయవలసి వచ్చిందని కాంగ్రెసు చెబుతున్నది. రాజకీయాలలో మరీఅంత నీతిమంతంగా ప్రవర్తించడం ప్రమాదకరమని. అయినా రాజకీయ ప్రమాణాల పరిరక్షణ బాధ్యత ఒక్క కాంగ్రెసుదేనా? అని ఒక కాంగ్రెసు నాయకుడు అన్నాడు. ఇతరులకు మాత్రం బాధ్యతలేదా? అని ఆయన అడిగాడు.

ఏమైనా, గతంలో ఈ పార్టీల మార్పిడి పద్ధతిని ప్రోత్సహించింది కాంగ్రెసే తాను ఇంతకాలంగా గౌరవించిన ఉత్తమ ప్రమాణాలను గాలికి వదిలే హక్కు కాంగ్రెసుకు వున్నమాట నిజం. అయితే, స్వాతంత్రోద్యమం అది నిర్వహించిన పాత్రనుబట్టి, ఇప్పటికీ కేంద్రంలో తాను అలంకరిస్తున్న కీలక స్థానాన్నిబట్టి దేశంలో ఉత్తమమైన రాజకీయ సంప్రదాయాలను నెలకొల్ప వలసిన, వాటిని కాపాడవలసిన బాధ్యత హెచ్చుగా కాంగ్రెసుపైనే వుంది

బ్రిటిష్ సంప్రదాయం

బ్రిటిషివారి సంప్రదాయాలలో పార్టీల మార్పిడికి ఎక్కడ అవకాశ లేదు. చరిత్ర అంటిచాడు రెండు రాష్ట్రపార్టీలనుమార్చినమాట ఒకటి అయినా. కాని పార్టీమారేటప్పుడుమేరకు సంయోజకవర్గ వోటర్లను సంప్రతించడం అవసరమైనవి, అవసరమైతే తాను తిరిగి ఎన్నికకు నిలబడగలనని చర్చిల్ అన్నారు. త్వరలో నే తిరిగి జనరల్ ఎన్నికలు జరుగనున్నందున కన్సర్వేటివ్ పార్టీనుంచిలిబరల్ పార్టీకి మారిన చర్చిల్ తిరిగి ఎన్నికకు నిలబడాలని ఎవ్వరూ అడగలేదు 20 సంవత్సరాల తరువాత ఆయన "కాన్‌స్టిట్యూషనలిస్టు"గా పోటీ చేసి, తిరిగి కన్సర్వేటివ్ పార్టీలో చేరాడు.

కాగా, మన దేశంలో కూడా ఈ పార్టీల మార్పిడి పద్ధతిని నిరోధించాలని ప్రజాస్వామిక పక్షాల నాయకులు చాలామంది అంగీకరిస్తున్నారు. మన దేశంలో సంప్రదాయాలవల్ల ప్రయోజనం లేదని, కొన్ని దేశాలలో చలి పార్టీల మార్పిడి పద్ధతిని నిషేధిస్తూ శాసనాలు ప్రవేశపెట్టాలని కొందరు సూచిస్తున్నారు కాని, దేశంలో నైతిక ప్రవర్తన నన్నగిలుతు తగా శాసనాలను చేయడం వల్ల ప్రయోజనం లేదన్న వంగతిని పన్నరించారాదు

కాగా, అన్ని రాజకీయ పార్టీలు కలిసి, తమకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్ణయించుకొని, దాన్ని "నవభారత ధర్మం"గా అమలుపరిచి మన దేశంలో ప్రజాస్వామ్యం రక్షింపబడుతుంది.

సంక్షిప్త వార్తావళి

నేపాల్ ఈ సంవత్సరం చైనా నుంచి తొమ్మిది కొట్ల విలువగల విద్యావసర వస్తువులను దిగుమతి చేసికొనదలచిన ది నేపాల్‌లో చైనా వస్తువులకు గిరాకీ లేకపోయినా వాటిని పవరీతంగా సరఫరా చేసకొంటున్నారన్న ఆరోపణను ఖాట్మండూలో జులై 25వ తేదీన ప్రభుత్వాధికారులు ఖండించారు.

* * *

హవానాలో జులై 28 వ తేదీన ప్రారంభం కావలసిన లాటిన్ అమెరికన్ ప్రజల సమైక్యతాధిక్య మహాసభ వ్యవస్థాపకుల్లో కొన్ని కారణాలవల్ల తాత్కాలికంగా వాయిదాపడినట్టు మెక్సికో నిటి వార్త. ఈ మహాసభకు ప్రతి లాటిన్ అమెరికన్ దేశం నుంచి ఎవిధ జాతీయ ఏమైనవోద్యమాలకు ప్రాతినిధ్యం వహించగల ఒకే ప్రతినిధి వర్గం హాజరుకావాలని క్యూబన్ విద్యార్థులు పట్టుబట్టి చూపడంతో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసివచ్చినదట.

* * *

పి. టి. ఐ. జనరల్ మేనేజర్ శ్రీ కె. ఏన్. రామచంద్రన్ జులై 24 వ తేదీన మాట్లాడుతూ ఆసియా వార్తా సంస్థను నెలకొల్పాలని సూచించినట్టు టోక్యో వార్త. ఆయన ఆసియావార్తా సంస్థల సమాఖ్య ద్వితీయ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ ఆసియాసి దేశాల నుంది విశ్వాసికమైన, యథార్థమైన వార్తలను వెలువరించడానికి అట్టి సంస్థ తోడ్పడగలదని పృష్టీకరించాడు.

* * *

ఫిలిప్పీన్స్‌లో సుమారు ఒక ఏడాది క్రితం అమెరికా వ్యతిరేకులు కనిగొన్న అద్భుతమైన విద్యుం వల 1969 నాటికి ఫిలిప్పీన్స్ స్వయం సమృద్ధం కావడమేకాక, మొత్తం ఆగ్నేయ ఆసియాయే ఆహార క్లిష్టతనుంచి విముక్తం కాగలదన్న అభిప్రాయాన్ని ఫిలిప్పీయన్ ఉపాధ్యక్షుడు ఫెర్నాండో లోపెజ్ వ్యక్త పరచినట్టు రోమ్ వార్త. ఈ కొత్త విత్తనం వలపాయాన్ని దాదాపు పది రెట్లు పెంచగలదని, ప్రస్తుతం హెక్టారుకు సుమారు 28 క్వింటాళ్ళు పండిస్తుంటే దానివహాయంతో 200 క్వింటాళ్ళు పండిని సాధించవచ్చునని ఆయన పత్రికా గోష్ఠిలో తెలియ జేశారు.

* * *

బోలివియా రష్యాలో వర్యటించి ఇటీవలనే తిరిగి వచ్చిన మైసూరు యూనివర్శిటీ వైస్-చాన్సలరీ శ్రీ శ్రీమాలి జులై 24వ తేదీన విలేకరులకు తన అనుభవాలను తెల్పుతూ, రష్యా ప్రభుత్వం ప్రజల విద్యావసరాలను సమర్థవంతంగా తీర్చడంలో కృతకృత్యమైందని అది విరిక్షిప్యతను దారిద్ర్యాన్ని నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలించి గల్గిందని వక్కాణించారు.

* * *

మైసూరు శాసన సభ్యులు ఏడాది పొడవున ఉచిత వైద్య సహాయాన్ని పొందుతున్నారు. వారికి ప్రస్తుతం శాసన వరిశమావేశాలు జరుగుతున్న కాలంలోనే అట్టి సౌకర్యం లభిస్తున్నది. ప్రభుత్వం కొత్త నిర్ణయం ప్రకారం వారు బస్సులలో రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ప్రయాణం చేయడానికి ఫ్రీ పాసులు కూడా లభించనున్నాయి.

* * *

భారత దేశ్మలై, ప్రస్తుతం మలేసియాలో నివసిస్తున్న ఎనిమిదిలక్షలమంది పౌరులకు ప్రాతిపదికం వహిస్తున్న మలేసియన్ ఇండియన్ కాంగ్రెసు పార్లిమెంటరీ కార్యదర్శి కృషి చేయవలసిందిగా భారత వ్యాపారులను అర్థిస్తూ తీర్మానించినట్టు కౌలాలంపూరు వార్త. 20వ మహాసభను జరుపుకొంటున్న ఈ కాంగ్రెసు పార్లిమెంటరీ వేత్తలుగా తమ కిసాయిర్యాలను విరూపించుకోవాలని భారత వర్తకులకు ఉద్బోధించింది.

* * *

మహాత్మ గాంధీ మనుమరు శ్రీ రాజ్ మోహన్ గాంధి జనతా పెయిగుదలను అరికట్టడానికి పెరుగుతున్న కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను విరమించడానికి ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను జులై 23 వ తేదీన విమర్శించినట్టు కాక్స్ వార్త. అయన దైతిక పునరుద్ధరణ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రభుత్వ ప్రతిపాదనలు లజ్జాకరమైనవని వ్యాఖ్యానించారు.

వార్తలలోనివ్యక్తి

గ్వాలియర్ మహారాణి

మధ్యప్రదేశ్‌లో మధ్యంతరపు ఎన్నికలు జరిగితే కాంగ్రెసును తాను వేలమెట్టం చేయగలనని గ్వాలియర్ మహారాణి శ్రీమతి విజయరాజే సిందియా మొన్న గా లియర్‌లో ఒకబహిరంగ సభలో మాటాడుతూ అన్నది. అది ఆమెకు సాధ్యమైనా, కాకపోయినా, గ్వాలియర్ ప్రాంతంలో ఆమెకు ఒకేష్టమైన పదుకుబడి కలదనడంలో సందేహంలేదు. ఎందువల్లనంటే, మొన్నటి జనరల్ ఎన్నికలలో ఆమె లోకసభకు పోటీ చేసినప్పుడు దేశం మొత్తంలో లోకసభకు పోటీలో ఎక్కువవోట్లు మెజారిటీతో గెలిచిన వారిలో ఆమె ది రెండవస్థానం. మొదటి స్థానం శ్రీ దాపన్‌ది.

మొన్నటి ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసేతర పక్షాలకు మెజారిటీ వచ్చివుంటే శ్రీమతి విజయరాజే సిందియా ముఖ్యమంత్రి అయివుండేది. కాకపోయినా కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు అని ఒక బొంబాయి వార వత్రిక ఎన్నికలకు ముందు ప్రచురించిన ఫొటోలో ఆమె ఫొటో కూడా వుంది.

1962 ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెట్టు పైనే లోకసభకు ఎన్నికైన ఈమె మొన్నటి ఎన్నికలకు ముందు కాంగ్రెసు నుంచి పైదొంగి ఆ సంస్థపై కత్తి కట్టింది.

ఎప్పటికైనా మధ్యప్రదేశ్‌లో ఎన్నికలు జరిగి కాంగ్రెసేతర పక్షంకు మెజారిటీ వచ్చినా, లేదా మిశ్రా మంత్రివర్గం రాజీనామా చేసి, మంత్రివర్గ నిర్మాణానికి ప్రతిపక్షంకు అవకాశం కలిగినా ఈమె ముఖ్యమంత్రి కావడం భాయమని అభిజ

మధ్యప్రదేశ్ సంక్షోభం

తుది నిర్ణయాధికారం శ్రీ మిశ్రాకు అప్పగింత

కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించి ముఖ్యమంత్రి 'భావిచర్యలు' గైకొనాలని పార్లమెంటరీబోర్డు సూచన

31 వ తేదిలోగా అసెంబ్లీ తిరిగి సమావేశం కాగలదట

న్యూఢిల్లీ, జులై 24—

మధ్యప్రదేశ్ పరిస్థితిపై ముమ్ముందు ఎటి చర్యలు గైకొనాలన్న విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో సంప్రతించి ముఖ్య మంత్రి శ్రీ డి. పి. మిశ్రాయే నిర్ణయించుకొనాలని కాంగ్రెసుపార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితిని గురించి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేడు పరిశీలించింది.

శ్రీ మిశ్రా ప్రకటన

బోర్డు సమావేశం ముగిసిన పిదప ముఖ్య మంత్రి డి. పి. మిశ్రా పత్రికలవారితో మాట్లాడుతూ, భోపాల్ వెళ్ళి తాను గవర్నరుతో సంప్రతించవలసి జరిపిన పిదప రాష్ట్ర అసెంబ్లీ సమావేశ పరచబడగలదని తెలియజేశారు.

శ్రీ మిశ్రా రేపే భోపాల్ బయలుదేరి వెడతారు.

రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వంనుంచి శ్రీ మిశ్రాను వైదొలగించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు అంగీకరించలేదు.

పార్టీనుంచి వైదొలగిన సభ్యులు తిరిగి పార్టీలో చేరడానికి తోడ్పడే పక్షంలో తాను పార్టీనాయకత్వంనుంచి వైదొలగ లేనని శ్రీ మిశ్రా విన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలకు వేర్వేరుగా లేఖలు వ్రాసినట్టు విషయం పాఠకులకు విదితమే.

ఎటి ఎసెంబ్లీలో కూడా జులై 31 వ తేదీ లోపుగా రాష్ట్రఅసెంబ్లీని తిరిగి సమావేశ పరచడం జరుగుతుందని శ్రీ మిశ్రా ఎత్తిచూపారని తెలియజేశారు.

అసెంబ్లీ సమావేశమైన రోజున విద్యామంత్రిగా తాను పదుంపై వోటింగ్ జరగగలదని కూడా ఆయన తెలిపారు.

తాను, గవర్నరు లోగడ చేసిన వాగ్దానాలను దృష్టిలో వుంచుకొని ఈ తర్కాన్ని గైకొన్నట్లు ఆయన చెప్పారు.

"తిరుగుబాటు ఎలా జరుగుతుంది? అసెంబ్లీని రద్దుచేయాలని మీరు కోరనున్నారా?" అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, "రాజీనామా గైకొనవలసిన తర్కాలను గురించి కాంగ్రెసు అధ్యక్షుడితో సంప్రతించిన మీదటే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది" అని శ్రీ మిశ్రా అన్నారు.

"ఆదివారం నాడు కాంగ్రెసు అధ్యక్షుడితో సంప్రతించడానికి ఏమి జరుగుతుంది?" అని ప్రశ్నించగా, దాని విషయమై వున్నట్టు శ్రీ మిశ్రా సమాధానమిచ్చారు.

సభను రద్దుచేయాలని కోరేహక్కు ఏమయినా కాంగ్రెసు అధ్యక్షుడికి, తనకు మధ్య ఎటి బేధాభిప్రాయాలు లేవని శ్రీ మిశ్రా తెలియజేశారు.

పార్టీ నుంచి వైదొలగిన సభ్యులలో కొందరు తిరిగి పార్టీలో చేరగలరని మీరు భావిస్తున్నారా? అని ఎత్తిచూడగా భోపాల్ చేరిన తరువాత మాత్రమే పరిస్థితిని అవగాహన చేసుకొనడం సాధ్యమని ఆయన చెప్పారు.

వారంతా ఇప్పుడు భోపాల్ తిరిగి వెళ్లిపోయారు. కొంత కాలం గడిచిన తరువాత వారికి మరింత స్వేచ్ఛ లభించగలదు" అని శ్రీ మిశ్రా నవ్వుతూ చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించుట అవసరమైన భావి కార్యక్రమం ఏమిటో వివరించ వలసిందిగా ఎదురుప్రశ్నించగా, "నా అభిప్రాయాలు సువ్యక్తమైనవే అందరికి తెలిసినవే" అని శ్రీ మిశ్రా సమాధానమిచ్చారు.

రాజీనామాకు తన సంసిద్ధతను అంగీకరించక పోయిన పక్షంలో అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు జరపాలని గవర్నరుకు సలహా ఇవ్వడానికి తనను అనుమతించాలని శ్రీ మిశ్రా విన్న కేంద్రనాయకులకు తెలిపారు.

భోపాల్ వెళ్ళబోయేముందుగా శ్రీ మిశ్రా కాంగ్రెసు అధ్యక్షునితో తుది చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

కామరాజ్, ఇందిరలతో శ్రీ మిశ్రా చర్చలు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, సదరాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకొని, 30 నిముషాలపేపు అయినతో చర్చలు జరిపారు.

తరువాత శ్రీ మిశ్రా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ తిరిగి సమావేశపరచిన తరువాత అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్ విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరా గాంధీల మధ్య జరిగిన చర్చలను గురించి శ్రీ మిశ్రా విన్న కేంద్రనాయకులకు తెలియజేశారు.

మధ్యంతరపు ఎన్నికల ప్రతిపాదన

40 మంది కాంగ్రెసు ఎం. పి. ల వ్యతిరేకత

న్యూఢిల్లీ, జులై 24— మధ్యప్రదేశ్ అసెంబ్లీని రద్దు చేయాలని, రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలు జరపాలన్న మూడవ సమ తీవ్రంగా ప్రతిపాదిస్తూ పార్లమెంటులోని 40 మంది కాంగ్రెసు సభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు లేఖ వ్రాశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి తరచుగా వచ్చినదని చెప్పబడుతున్న ఆ వాదన పరిహేతుకమైనది కాదని వారు పేర్కొన్నారు.

రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీని రద్దు చేయవలసినదిగా గవర్నరుకు సూచించే హక్కు ముఖ్యమంత్రికి వుంటుందని, అయినా అది మెజారిటీ అభిప్రాయం కాదని వారు స్పష్టంచేశారు.

మెజారిటీ పార్టీ కొత్తగా ఎన్నికలు జరపాలి కోరడంలో అర్థం వుంటుందని వారు పేర్కొన్నారు.

"రాజ్యాంగం దృష్టిలో మైనారిటీ పార్టీ నాయకుడు తనను సభను రద్దు చేయవలసిందిగా కోరడం మాకు తెలియదు" అని వారు పేర్కొన్నారు.

ఈ లేఖపై సంతకాలు చేసినవారిలో ఈ క్రిందివారు వున్నారు: మాజీ మంత్రి శ్రీ అశోక్ సేన్, శ్రీ తిరువేంగళప్ప శ్రీ దిగ్విజయ నారాయణ్‌సింగ్, శ్రీమతి పద్మజా నాయుడు, శ్రీమతి సుచేత కృపలాని శ్రీమతి కారదా ముఖర్జీ.

మధ్యంతరం ఎన్నికలు: కాంగ్రెసు సభ్యుల భిన్నాభిప్రాయాలు

భోపాల్, జులై 24 —మధ్యప్రదేశ్‌లో మధ్యంతరపు ఎన్నికలు జరపవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ప్రతిపాదనలోగల చిక్కులను గురించి కాంగ్రెసు శాసన సభ్యులు ఎలుపొట్లు తర్కించుకున్నారు.

ఈ సమస్యపై కాంగ్రెసు సభ్యుల భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు. అయితే ఇక్కడ సమావేశమైన సభ్యులు మధ్యంతర ఎన్నికలకు తమ తీవ్ర వ్యతిరేకతను వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే గత బుధవారం జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో శాసనసభను రద్దుచేయాలని, మధ్యంతరపు ఎన్నికలను జరపాలన్న ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా వైఖరిని పూర్తిగా సమర్థించారు.

మధ్యంతరపు ఎన్నికలవల్ల తమ భవిష్యత్తుకు దెబ్బవాటిల్లుతుందేమోనన్న భయాందోళనలను సభ్యులు వెలిబుచ్చారు.

మధ్యంతరపు ఎన్నికలు జరపాలనిపార్టీ నిర్ణయించిన పక్షంలో తాను పార్టీనుంచి రాజీనామా చేయగలనని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జగదీశ్‌నారాయణ్ చెప్పారు.

సంయుక్తవిధాయక్ దళ్ మెజారిటీ: కేంద్రనాయకులు గుర్తించినారట

రాష్ట్ర అసెంబ్లీ సంయుక్తవిధాయక్ దళ్‌కు మెజారిటి కలదని కేంద్రనాయకులు ప్రస్తుతం గుర్తించినట్లు మధ్యప్రదేశ్ అసెంబ్లీలో సంయుక్త ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. కె. సక్సేనా చెప్పారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తర్వాత వారు విలేకరులతో మాట్లాడుతూ 298 మంది సభ్యులుగల శాసన సభలో తమబలం 155కు పెరిగినదని అన్నారు.

ఆయన ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ సభ్యులుతో చర్చలు జరిపారు.

36 మంది కాంగ్రెసు సభ్యులు తిరిగి పార్టీలో చేరబోరని నిస్సందేహంగా రుజువున్నట్టు శ్రీ సక్సేనా తెలియజేశారు.

మధ్యంతరం ఎన్నికలు జరిగినపక్షంలో అటి శాసనసభలో కాంగ్రెసు బలం మరింత తగ్గగలదని ఆయన అన్నారు.

కొంత మంది కాంగ్రెసు ఎం. పి. లతోసహా దాదాపుమంది కాంగ్రెసు నాయకులు మధ్యంతరం ఎన్నికలకు వ్యతిరేకులని శ్రీ సక్సేనా చెప్పారు.

శ్రీ కె. సి రెడ్డి తిరిగి భోపాల్ రాక

రాష్ట్రంలో రాజకీయ సంక్షోభాన్ని గురించి ఢిల్లీలో చర్చలు జరిపిన పిదప రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన ఎత్తికల వారిని కలుసుకొనడానికి విశాఖపట్నం వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఆయన మంత్రివర్గ సహచరులు ఢిల్లీ నుంచి రేపు తిరిగి రానున్నారు.

రాజ్యసభ నుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ జులై 24— మధ్యప్రదేశ్ పరిస్థితి ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానంపై సభ్యులు మూడు గంటల పాటు చర్చ సాగించిన పిదప, చర్చను వాయిదా వేస్తూ అధ్యక్షుడు రూలింగ్ విచ్చినందుకు నిరసనగా రాజ్య సభనుంచి మొత్తం ప్రతిపక్షం నేడు వాకౌట్ చేసింది.

చర్చకు సమాధానం చివ్వడానికి హోంశాఖ మంత్రి శ్రీ చవాన్ డిప్యూటి చైర్మన్ శ్రీమతి వయొలెట్ ఆల్వా ఎదుటగా, ఇంతకు ముందుగా తమ పేర్లు విచ్చిన సభ్యులు ప్రసంగించడానికి తమవంతు ఇంకా లేదనిచెప్పడానికి పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడ్డారు.

నిబంధనల ప్రకారం ఒక కాలింగ్ అటెన్షన్ తీర్మానంపై రెండున్నర గంటలపాటు చర్చ జరపడానికి అనుమతించబడినదని శ్రీమతి ఆల్వా తెలియజేశారు.

ఈ చర్చలు మూడు గంటలపాటుపాల్గొన్న సభ్యులు అధ్యక్షులిచ్చిన రూలింగ్‌తో సంతృప్తి చెందలేదు. ఏ. ఎస్. పి. సభ్యులు మొదట సభనుంచి వాకౌట్ చేశారు. తరువాత కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. జన సంఘం, స్వతంత్ర సభ్యులు వాకౌట్ చేశారు.

కరాచీకి బస్ సుంచి టాంకుల సరఫరా

అమెరికా సెనెట్ విదేశ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో వెల్లడి

వాషింగ్టన్, జులై 24 —

అమెరికాలో తయారయిన టాంకులను పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ విక్రయించినట్టు నే డిక్కడ వెల్లడైనది.

1965 లో ఇండో-పాక్ యుద్ధం పలితంగా రెండు దేశాలకు ఆయుధ సరఫరాను అమెరికా నిలిపివేసిన తర్వాత పెక్కు జెట్ విమానాలను పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ సమకూర్చింది.

పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ మంచి టాంకులు, జెట్ విమానాల సరఫరాకు సంబంధించిన విషయాలు అమెరికా సెనేట్ విదేశ సంబంధాల ఉపసంఘం సమావేశాలలో వెల్లడైనవి.

కెనడాలో తయారైన ఎస్.86 సేబర్ ఫైటర్ విమానాలను 1966 లో ఇరాన్‌కు పశ్చిమ జర్మనీ సరఫరాచేయగా ఇరాన్ వాటిని పాకిస్తాన్‌కే ఎంచింది.

పశ్చిమజర్మనీ తమవద్దగల పాత అమెరికన్ ఆయుధాలను పాకిస్తాన్‌కు విక్రయించడానికి దాదాపుగా యత్నిస్తున్నది.

సెనేట్ విదేశ సంబంధాల ఉపసంఘం సమావేశంలో ప్రముఖ అంతర్జాతీయ ఆయుధాల వ్యాపారి ఇచ్చిన సాక్ష్యం ప్రకారం సేబర్ జెట్ విమానాల కొనుగోలుకు ఏకంగా పాకిస్తాన్ ఒక ఇరానియన్ సరఫరాను ఉపయోగించినట్టు తెలియ వచ్చింది

సరాసరి కాకుండా ఆ ఆయుధాలను కొనుగోలు చేయడంలో ఎక్కువ ఇబ్బంది వున్నందువల్ల పాకిస్తాన్ ఈ ఎర్పాటు అవలంబించింది.

అంతర్జాతీయ ఆయుధ వ్యాపారసంస్థ అధ్యక్షుడు శ్రీ కామ్యూల్ కమింగ్స్ ఉపసంఘం ముందు మాట్లాడుతూ పశ్చిమ జర్మనీ ఇరాన్‌కు మూడునుంచి ఆరు యూరోప్లు విమానాలను జట్టుగా సరఫరా చేసినదని అన్నారు.

ఈ విమానాలు ఇరాన్ ఉద్దేశించినవికావని, పాకిస్తాన్ కోసమేనన్న విషయం అప్పుడు అప్పుడు యూరప్‌లో అందరికీ తెలుసునని కూడా ఆయనచెప్పారు.

ఒక మాజీ పశ్చిమ జర్మనీ ఇప్పుడు అమెరికాలో తయారైన పన్నెండు వందల ఎమ్.47, ఎమ్.48 టాంకులను పాకిస్తాన్‌కు విక్రయించడానికి యత్నిస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ఇరాన్, పశ్చిమజర్మనీ లాలూచీ

న్యూయార్క్, జులై 25— పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరాపై ఆంక్షలున్నకాలంలో ఇరాన్ కరాచికి ధారాళంగా సైనిక సామగ్రిని సరఫరా చేయగా పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇరాన్‌కు తోడ్పడిందని సెనెటు విదేశ వ్యవహారాల కమిటీ విడుదల చేసిన నివేదికలో వెల్లడియైంది.

సెనెటు విదేశ వ్యవహారాల కమిటి నివేదికలో ఎఫ్-86 సైబర్ బాంబర్లు పాకిస్తాన్‌కు ఎలా చేరుకున్నది వివరింపబడింది. అమెరికా ఈ విమానాలు 80 మి ఎత్తున జర్మనీకి అమ్మగా అవి ఇరాక్‌కు, అక్కడినుంచి పాకిస్తాన్‌కు చేరవేయబడ్డాయి వాషింగ్టన్ ఈ విషయమై ఆక్షేపణ తెలిపినమీదట 28 విమానాలు ఇరాన్‌కు పంపించివేసి తిరిగి కొన్నాళ్ళకు పాకిస్తాన్ వాటిని తెప్పించుకున్నది.

అమెరికా ప్రభుత్వం పెద్ద రాజ్యాలకు ఆయుధ సామగ్రిని అమ్మినా అవి వాటిని వర్తమాన దేశాలకు తిరిగి విక్రయించకుండా తగు కట్టుబాట్లను తమ ప్రభుత్వం చేయలేక పోతున్నందుకు ఈ నివేదిక విమర్శిస్తున్నది.

పాకిస్తాన్ వేరుగా అమెరికా నుంచి ఆయుధ సామగ్రిని కొనడంలో విఫలమైనందున పాకిస్తాన్‌కు తోడ్పడే విముఖత ఇరాన్ లాంటి ఇరాన్ సైనికాధికారి సరఫరా తుపాకియన్ ద్వారా ఆయుధ సామగ్రిని కరిదు చేసి పాకిస్తాన్‌కు సరఫరా చేయించారు. పశ్చిమ జర్మనీ ఈ వ్యవహారాన్నంతా ఎదిగివుండే ఇరాన్‌కు తోడ్పడింది.

అమెరికా ఆయుధ సామగ్రి విక్రయ కార్యాలయాలు

ఇండియా పాకిస్తాన్‌లలోగల అమెరికా సైనిక సామగ్రిని విక్రయ కార్యాలయాలను ఈ నెల ఒకటవ తేదీ నుంచి మూసివేసే ఉద్దేశాన్ని అమెరికా ప్రభుత్వం ప్రకటించినా ఇంకా అవి యథాప్రకారం పనిచేస్తూనే వున్నాయి.

అమెరికా, ఇండియా పాకిస్తాన్‌లకు అరువు ప్రాతిపదికపైకాక నగదు చెల్లింపుకు ఆయుధ సామగ్రిని విక్రయించడానికి గత మార్చినెలలో నిర్ణయించింది. ఇండియా పాకిస్తాన్ రెండూ అమెరికా నుంచి సైనిక సామగ్రి పరిధిగాలు సగదు చెల్లింపుపై కొంటూనే వున్నాయి.

చైనాసేనల సరిహద్దు ఉల్లంఘనలు

జులై 18 వరకు 84 సార్లు జరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, జులై 24— చైనాసరిహద్దుల పొడవునా జులై 18 వ తేదివరకు 84సార్లు సరిహద్దు ఉల్లంఘన సంఘటనలు జరిగినట్టు వార్తలువచ్చినవి. వాటిలో చైనా విమానాలు రెండుసార్లు భారత గగనవీధిని ఉల్లంఘించినవి.

లోకసభలో శ్రీ రవిరాయ్ ప్రశ్నకు రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి.ఆర్. భగత్ సమాధానమిస్తూ ఈ సంఘటనల పట్ల చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం నిరసన తెలియజేసినదని అన్నారు

తాలూకా ఆఫీసుపై జప్తుకు యత్నం

శాసనసభలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24— తణుకు తాలూకా ఆఫీసుపై జప్తు ఉత్తర్వు తెలపడంగురించి రాష్ట్ర శాసనసభలో నేడు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. బుచ్చిరాయుడు ప్రస్తావించారు.

ప్రభుత్వం తనకు ఇవ్వవలసిన బకాయిలకింద తణుకు తాలూకా ఆఫీసుపై సబ్‌కోర్టు నుంచి జప్తు ఉత్తర్వును తణుకులోని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్ళపూడి అమ్మరాజు తెచ్చారని ప్రభుత్వం దృష్టికి సభ్యుడు తెచ్చారు

ఈ జప్తు ఉత్తర్వును తాలూకా ఆఫీసుకు జారీచేశారని తెలుపుతూ, ఈ సంఘటన వివరాలను తాను తెలుసుకొనగోరుతున్నానని సభ్యుడు అడిగారు.

నాగార్జునసాగర్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు

సరేజరపాలని ఢిల్లీ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్టు అసెంబ్లీలో శ్రీ గురుమూర్తి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 25—

పారిశ్రామిక వికేంద్రీకరణకు తొలి చర్యగా నాగార్జునసాగర్ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాల సర్వేకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు పరిశ్రమల మంత్రి శ్రీ బి.ఏ. గురుమూర్తి నేడు ప్రకటించారు.

కేంద్ర ప్రణాళికలకి చెందిన లఘు పరిశ్రమల విస్తరణ శిక్షణా సంస్థకు ఈ సర్వేను అప్పగించినట్టు ఆయన తెలియచేశారు.

పరిశ్రమల శాఖ కింద రు. 1.63.85 200 లు బడ్జెటు 1967-68 సంవత్సరానికి మంత్రి నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి మొత్తం పెట్టుబడికింద రు. 4. 13. 83. 200లు. స్థిరవనరి పెంటింగ్ క్రింద రు. 1. 62 47. 000. ఇతర వనరులపై పెట్టుబడి కింద రు. 20. 00. 000లను ఆయన అందులో చూపించారు.

1967 మార్చి నెలాఖరువరకు రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు ఋణం ఇచ్చుకొన్నవారు రు. 575.49 లక్షలను తిరిగి చెల్లింపవలసి వున్నదని కూడా మంత్రి తెలియజేశారు.

రాష్ట్రఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు, 1966-68 సంవత్సరకాలంలో మొత్తం రు. 12 64 లక్షలు లాభం వచ్చింది. అంతకు క్రితం సంవత్సరం రు. 12.47 లక్షల మేరకు లాభం వచ్చింది.

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్రంలో 44 సంస్థలకు రు 609 65 లక్షల మేరకు ఆర్థిక సహాయం చేసింది. వాటిలో 28 సంస్థలు ఇంతవరకు రు. 431-90 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నాయి.

ప్రయివేటు కంపెనీల సహకారంతో కార్పొరేషన్ ఏర్పాటుచేసిన బార్‌బేరింగ్ ప్రాజెక్టు, ఇంటెగ్రేటెడ్ గ్లాస్ ప్రాజెక్టులు పక్షమైన అభివృద్ధిని సాధించి లేనట్టు తెలియజేశారు. అందువల్ల ప్రాజెక్టుల పరిమాణాన్ని తగ్గించాలని కార్పొరేషన్ యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

నంద్యాల, పరంగిపుర, విజయవాడ, సామర్లకోట, విశాఖపట్నం, కడప పట్టణాలలో వున్న రామెటీరియల్ సర్వేయింగ్ సెంటర్లు ప్రస్తుత సంవత్సర కాలంలో రు. 1.33 32.123 లు విలువ మేరకు సామాగ్రిని లఘు పరిశ్రమల సంస్థలకు పంపిణీ చేసినట్టు కూడా మంత్రి శ్రీ గురుమూర్తి వెల్లడించారు.

ఆదిలాబాద్, వికారాబాద్ ప్రాంతాలలో పాత్రలకు ఉపకరించే మట్టి విల్లల వనరోధనకు, శ్రీకాకుళం ప్రాంతంలో మాంగనీసు, గ్రాఫైట్ ఖనిజాల పరిశోధనకు రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ ఒక కార్యక్రమాన్ని రూపొందించినట్టు మంత్రి తెలిపారు.

జగ్గయ్యపేట వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపించే ప్రతిపాదన

కొన్ని ప్రయివేటు కంపెనీల సహకారంతో జగ్గయ్యపేట వద్ద ఒక సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలనికి గల అవకాశాలను కూడా కార్పొరేషన్ పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

సాలీనా పదిలక్షలటన్నుల ఉత్పత్తి సామర్థ్యంగల సిమెంటు ఫ్యాక్టరీ నిర్వహణకు ఆ ప్రాంతంలో 40 కోట్లటన్నుల సున్నం నిల్వలు లభ్యం కాగలవని పరిశోధనలో వెల్లడైనట్టు తెలిపారు.

ఈ రెండు ఫాక్టరీలను ప్రణాళికావ్యయం క్రింద బడ్జెట్‌లో రెండు లక్షల రూపాయలను సమకూర్చడం జరిగింది.

యుగోస్లావియా సహకారంతో హైదరాబాద్ లాంపరేకు విస్తరించాలని సంకల్పించినట్టు కూడా మంత్రి తెలియజేశారు. ఇందును మొదటి దర్యాగా, యుగోస్లావియాలోని "ఇన్వెస్ట్ ఇంపోర్ట్" కంపెనీకి రు. 10.5 లక్షల విలువ యంత్రాలకోసం ఆర్డరు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన దిగుమతి లైసెన్సు కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు

చేనేత మగ్గాలకు ఈ సంవత్సరానికి బడ్జెట్‌లో రు. 41-25 లక్షలను మాత్రమే సమకూర్చడం జరిగినదని ఆయనచెప్పారు.

కాఖాన సంబంధించిన ఇతర పథకాలలో పొదుపు చేసినవిదవ ఇంకా ఎక్కువ నిధులను సమకూర్చడం జరిగలదని మంత్రి హామీ ఇచ్చారు.

ఎక్కువ ఎగుమతులకు అవకాశమున్న ఖనిజాల ఉత్పత్తిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించినదని, ఇందుకు తొలి దర్యాగా నాగార్జున సాగర్ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి సర్వే చేపట్ట బడుతుందని అన్నారు.

సహకార రంగంలోని దక్కన్ ఫ్యాక్టరీ లను చెరకు సమస్యల కొరత ఏర్పడిన విషయమై శ్రీ గురుమూర్తి విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీల నిర్వహణ తీరు తెన్నుల పరిశీలనకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించినదని, అయితే ఫ్యాక్టరీలకు చెరకును లభ్యంచేయుడమే సమస్య అని ఆయన అన్నారు.

వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేనప్పటికి, విజాం సుగర్ ఫ్యాక్టరీ గత సంవత్సరంకన్న అభివృద్ధిని సాధించినదని అన్నారు.

అతర్వాత సద్దులను పక్ష అమోదించి పడి.

పే కమిషన్ నివేదిక

(1 వ పేజీ తరువాయి)

కమిషన్. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొన్నట్లు తెలుస్తున్నది.

కమిషన్ సిఫారసులను అమలుజరపడానికి ప్రభుత్వానికి అదనంగా కనీసమే 86 లక్షల రూపాయలు. వచ్చే సంవత్సరం 1.25 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదు.

భవిష్యత్తు సంవత్సరాలలో అదనంగా 2-21 కోట్ల రూపాయల మేరకు ఖర్చు కాగలదు రాష్ట్రంలో 2 3 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు ఉన్నారు.

బి. ఎ. ఎస్., బి. ఎ ఎస్ తదితర ప్రత్యేక స్కేల్స్‌మినహా ప్రస్తుతంవున్న 148 వేతనాల స్కేళ్ళను ఈ కమిషన్ వారు 26 కు తగ్గించారు.

ఉపాధ్యాయుల వేతనాలు

ఉపాధ్యాయుల వేతనాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కేంద్రంతో సంప్రతింపులు జరుపుతున్నది.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల స్కేలు లోయర్ డివిజన్ క్లర్కుల స్కేళ్ళ వలె 80-160 గా నిర్ణయిస్తూ మొదటగా రెండు ఇంక్రిమెంట్లలో ఉపాధ్యాయుల స్కేళ్ళు వుండాలని సూచించారు.

కొఠారి కమిషన్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ప్రారంభవేతనం 90 రూపాయలు వుండాలని సూచించింది.

పట్టభద్రులై వుండి శిక్షణపొందిన ఉపాధ్యాయుల స్కేలు ఇప్పుడు ఉన్నట్టు 130-250 బదులు 140-280 వుండాలని కమిషన్ సిఫారసు చేసింది.

పే కమిషన్ సిఫారసులలో కొన్ని ప్రధానాంశాలు ఇవి.

500 నుంచి 900 వరకు వేతనంగల పదవులకు "సూపర్‌న్యూమరరీ" పద్ధతిని ప్రవేశపెట్టాలని సిఫారసు చేశారు. ఇది సామర్థ్యం పెంపొందుకు తోడ్పడుతుందన్న అభిప్రాయంతో ఈ సిఫారసు చేశారు.

సెక్రటేరియట్ పెషన్ అసిస్టెంట్ (మూడు రింబై డెబ్బై) కనీస, గరిష్ట వేతనాల స్కేళ్ళలో ఎటిమార్పులు చేయలేదు కాని ఇంక్రిమెంట్స్‌లో మార్పుచేశారు కమిషన్ సిఫారసు ప్రకారం వారి వేతనాలు 250 15 400-20-500గా వుంటుంది. 400 తర్వాత ఇంక్రిమెంట్ రేటు లోగడ 25 వుండగా ఇప్పుడు 20కి తగ్గించారు.

జిల్లాకార్యాలయాలలోని డిపార్టుమెంట్స్ ప్రధాన కార్యాలయాలలో సూపరింటెండెంట్లు స్కేల్స్‌ను సమానంచేశారు. ప్రస్తుతం జిల్లా కార్యాలయాలలో సూపరింటెండెంట్స్‌స్కేల్స్ 180-350. డిపార్టుమెంట్స్ ప్రధాన కార్యాలయాలలో వేతనాలు 180-400 వున్నవి. ఇవి కొత్త గ్రేడ్ ప్రకారం 180-12-300 - ఇవి 15-375 గా వుంటాయి.

డిప్యూటి సూపరింటెండెంటు. డిప్యూటి కలెక్టర్లు జిల్లాముఖ్యస్థ అధికారుల అసిస్టెంట్ కన్సర్వేటరీలను ఒకే వేతనాల స్కేళ్ళను నిర్ణయించారు వారిస్కేళ్ళు 400-25-650ఇవి 30-800అక్కౌంటెంట్ జనరిష్టవేతనం375గా వుంటుంది

డిప్యూటితహసీల్దారులు. అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు కొఆపరేటివ్ సర్టిఫికేట్ స్కేల్స్ ప్రస్తుతం వున్నట్లు 220-320కి బదులుగా 225 450గా వుంటుంది.

తహసీల్దారుల కనిష్ట గరిష్ట వేతనాలలో మార్పులేవి లేవుగానివి. ఇంక్రిమెంటల రేటును తగ్గించారు. ప్రస్తుతం వుండే 250-20-450-25-500కాగా కొత్తగా 200-15 400-20 500గా నిర్ణయించారు. (సెక్షన్ ఆఫీసర్లకు కూడా ఇదే వర్తిస్తుంది.)

కనిష్ట స్కేలు 50-75 కాగా గరిష్ట స్కేల్ 1500-1810 జిలాఖజీల్లా వేతనాలు ఐ. ఎ. ఎస్. ఉద్యోగుల స్కేల్సును సమానం చేశారు. వారి స్కేళ్ళు 1180-1800 11 సంవత్సరాలలో గరిష్ట జీతం తీసుకొంటారు.

పే కమిషన్ సిఫారసు చేసిన కొన్ని స్కేళ్ళు ఇవి బ్రాకెట్లలో ప్రస్తుతం వున్న స్కేళ్ళు ఇవ్వడం జరిగింది

తండ్రికి బదులు తనయుని సంతకం

శాసనసభలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25— ఒక కాంగ్రెసు శాసన సభ్యునికి బదులు అతని కుమారుడు సభ్యుని హోదాపట్టికలో సంతకంచేసినట్టు చెప్పబడే విషయం ఈరోజు శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి "ఆంధ్రజ్యోతి" ప్రచురించిన ఈ వార్తను అధ్యక్షుని దృష్టికి తెచ్చారు.

ఇదెంతో తీవ్రమైన విషయమని, పత్రికలో అసత్యవార్త ప్రకటన జరిగినదియితే సభహక్కులకు సంబంధించిన విషయం కాగలదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

మరికొందరు సభ్యులు లేచినిలబడి ప్రసంగిస్తూ వుండగా, సభాధ్యక్షుడు శ్రీ బి. నర్సారెడ్డి మాట్లాడుతూ, ఈ విషయంపై ఎవైనా ప్రకటన చేయడం సబబు కాదన్నారు. "ప్రతిపక్షం నాయకులు ఛా

డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రైనింగు

సెంట్రల్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి

ఎడ్వర్టైజుమెంటు.నెం 7/67.

ఈ క్రింద నుదహరించిన ఉద్యోగములకు వివరలో చూపిన విధంగా వివరములను తెల్లకాగితంపైవిస్తూ దరఖాస్తులు 5.8.67 వరకు కోరబడుచున్నవి. అన్ని ఉద్యోగములకు కేంద్ర ప్రభుత్వ రేట్లపై జీతం చెల్లించబడును.

ఇప్పటివరకు రిజిస్టరు చేయించుకొనని దగ్గరలోనున్న ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజిలో రిజిస్టరు చేయించుకొని అపాయింటుచేయబడిన సర్టిఫికెట్లు కాపీలు వగైరాలతో దరఖాస్తులు పంపవలెను. ప్రభుత్వ సర్వీసులో నున్నవారు వారి దరఖాస్తులను క్రమపూర్వగము ద్వారా సెంట్రల్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి.డైరెక్టరేట్ జనరల్ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రైనింగ్, క్రమాంక కి భవన్, రఫీమార్గ్, న్యూఢిల్లికి 5.8.67కు పంపవలెను. సెంట్రల్ ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజిలో గాని, ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజిలో గాని లేదా యజమానిచే గాని దరఖాస్తుల అడ్వాన్సు కాపీలుగాని లేదా ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరములు గాని ఇరువబడవు.

డి. జి. యి. అండ్ టి.

(1, జూనియర్ డ్రాప్స్మన్ : ఒకటి (షెడ్యూలు జాతులకు రిజర్వుచేయబడినది)

జీతం : రు 150-5-175-205-యిబి-7,240.

పనిచేయు స్థలం : న్యూఢిల్లీ, అర్హతలు: (1) మెట్రిక్ లేదా సమానమయినది. (2) డిప్లొమా లేదా యింజనీరింగ్ (మెకానికల్ అండ్ఎలక్ట్రిక్.) లేదా డ్రాప్స్మెన్ షిప్‌లో సర్టిఫికెట్టు (3) ప్రధానంగా యింజనీరింగు వర్క్‌షాపు డ్రాయింగు అప్రెంటీలో కనీసం 3సంలు అనుభవం. (4) డ్రాయింగులు మరియు స్కెచ్‌లుఖచ్చితంగా పనిచేయుటలో పాండిత్యం.

ii) సెంట్రల్ ట్రైనింగు ఇన్స్టిట్యూట్ ఫర్ ఇన్‌స్ట్రక్టర్సు, హైదరాబాదు.

(2) సీనియర్ ఇన్‌స్ట్రక్టరు (మెషినిస్టు) షెడ్యూలు జాతులకు రిజర్వు చేయబడినది.

జీతం : రు 210-10-290-15-320-యిబి-15-380. అర్హతలు: మెట్రిక్ లేదా సమానమయినది. 2. పి. టి. ఐ. ట్రైనింగుతో నేవల్/లేదు సర్టిఫికెట్టు 3. 5 సంలు అనుభవంకు ప్రాధాన్యత.

(3.) జూనియర్ ఇన్‌స్ట్రక్టర్లు - ఫిట్టర్ టర్నర్, వైర్‌మన్ & వౌండర్-4 ఉద్యోగములు (ప్రతిదీలో ఒకటి) - 1. మెకు. 1. షె జా. రిజర్వు చేయబడినది. 2. రిజర్వు చేయబడ లేదు. జీతం : రు 180-280. అర్హతలు : 1. మెట్రిక్ లేదా సమానమయినది. (ఏ గ్రేడులో ప్రవేశమునకు మెట్రిక్‌కన్న తక్కువ అర్హతయున్నచో పదిలింపబడును.) 2. నేవల్ గ్రేడు సర్టిఫికెట్టు. పి. టి. ఐ. ట్రైనింగుతో. 3. 3 సంలు అనుభవం— పత్రికమయిన కేసులో పదిలింపబడును.

III : సెంట్రల్ ట్రైనింగు ఇన్స్టిట్యూట్ ఫర్ ఇన్‌స్ట్రక్టర్సు, దాస్ నగర్, హౌరా.

4. జూనియర్ క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టరు (అల్లైడ్ గ్రేడు)-ఒక ఉద్యోగం.

అర్హతలు : 1. మెట్రిక్ లేదా సమానమయినది. 2. ప్రత్యేకమయిన గ్రేడులో నేవల్ గ్రేడు సర్టిఫికెట్టు లేదా డిప్లొమా హోల్డరు. 3. 3 సంలు అనుభవం. 4. వుడ్ వర్కింగ్ మరియు మెటల్ కట్టింగులో అనుభవం మరియు పి. టి. ఐ. మంది ఇన్‌స్ట్రక్టర్సు ట్రైనింగుకోర్సు ప్యాసయినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

5. జూనియర్ క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్ (షీట్ మెటల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్కు) ఒక్కొక్కటి ఒక్క ఉద్యోగం.

అర్హతలు : మెట్రిక్ లేదా సమానమయినది. 2. ప్రత్యేక గ్రేడులో నేవల్ గ్రేడు సర్టిఫికెట్టు లేదా డిప్లొమా హోల్డరు. 3. 4 సంలు అనుభవం. 4. వుడ్ వర్కింగ్ మరియు మెటల్ కట్టింగులో అనుభవం మరియు పి. టి. ఐ. మంది ఇన్‌స్ట్రక్టర్స్ ట్రైనింగ్ కోర్సు ప్యాసయినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

6. ఫిజియల్ ఎడుకేషన్ ఇన్‌స్ట్రక్టరు— ఒక ఉద్యోగం

అర్హతలు : 1. మెట్రిక్ లేదా సమానమయినది. 2. కాల్చెంది, ఫీల్డ్ మెజర్, పిట్టింగ్ మరియు ఎలక్ట్రికియనుఎగ్రేడులో నైనా వర్కింగు నాలెడ్జి. సినిమా ప్రొజెక్టరు మరియు ఆడియో.విజువల్ ఎయిడ్ ఎక్విప్‌మెంటు హ్యాండిల్ చేయగలిగి యుండవలెను. 3. ప్రొజెక్షన్ ఎక్విప్‌మెంటు ఆపరేషనులో 2 సంలు అనుభవం. 4. ప్రొజెక్టరు ఆపరేట్ చేయుటకు లైసెన్సు కలిగియుండవలెను. మరియు విజువల్ ఎయిడ్ శిక్షణకు తయారు చేయుటలో అనుభవం.

4.5 & 6 కేటగిరీలకు జీతం: రు 180-280.

IV. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇన్‌స్ట్రక్టర్సు, బొంబాయి

7. జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్-2 ఉద్యోగములు. (ఒకటి షె. కులములకు రిజర్వు చేయబడినది. జీతం : రు. 210-425.

అర్హతలు : మెట్రిక్ లేదా, సమానమయినది. 2 రేడియో మరియు ప్రాక్టీను పరిజ్ఞానం మరియు మంచి మానవ్యలేఖన స్కిల్‌తో

Davp 591 (13) 67.

రాష్ట్రంలో ఆయుర్వేదం ఫార్మసీ స్థాపనకు ప్రభుత్వం సంకల్పం

-అసెంబ్లీలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 25—

రాష్ట్రంలోని ఔషధశాలలకు మందులను సరఫరా చేయడానికి ఒక ఆయుర్వేదం ఫార్మసీని నెలకొల్పాలనే ప్రతిపాదన వున్నట్టు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఏ. వి. నరసింహారావు నేడు శాసనసభలో తెలియజేశారు.

రాష్ట్రంలో ఎంతో కాలం నుంచి వున్న పెక్కు ఆయుర్వేదసంస్థలున్నప్పటికి ఔషధశాలలకు మందులనిమిత్తం మద్రాసు ప్రాంతం కొనవలసి వస్తున్నదని అనేకమంది సభ్యులు ఏర్పాటుచేయగా ఆయన ఈ ప్రకటన చేశారు.

శ్రీ సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్లు లేరని చెప్పారు. ఒక నెల రోజులలో ఈ ఖాళీలో నియామకాలు జరగవచ్చునని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి బోనకాలు వ్యాధిని సమర్థంగా అరికట్టడానికి వట్టదాలలో డ్రైనేజి ఏర్పాటులు, మంచినీటి సరఫరాను అమలుజరపాలని కూడా తెలియజేశారు.

అంబరావితనం నిర్మూలన చట్టం కింద 1964 65 లో నాలుగు నేరాలు జరిగినట్టు, 1965-66 లో ఆరు జరిగినట్టు శ్రీ టి. సి. రావు ప్రశ్నకు సమాధానంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తెలియజేశారు.

1966-67లో రాష్ట్రంలో మొత్తం 41 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగినట్టు ఆహార శాఖ మంత్రి తెలియజేశారు.

గత సంవత్సరం నవంబర్ ఒకటవ తేదీ నుంచి ఈ సంవత్సరం జూన్ 26వ తేదీ వరకు హైదరాబాదు 14626 టన్నుల బియ్యం సంపినట్టు కూడా ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం కేంద్రానికి దాదాపు అయిదు లక్షల టన్నుల బియ్యం సప్లయి చేయాలని తలపెట్టినట్టు మంత్రి చెప్పారు.

శ్రీ సత్యనారాయణరాజుకు సమాధానంగా ఆయన ఈ విషయాలు తెలియజేశారు.

'మధ్యంతరఎన్నికలు జరపాలి'

40 మంది కాంగ్రెసు ఎం. పి. ల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 25 —మధ్యప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ సంక్షోభం పరిష్కారానికి, ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడానికి "మధ్యంతర ఎన్నికలు" జరపడమే హేతుబద్ధమైన పరిష్కార మార్గమని పేర్కొంటూ, సుమారు 40 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్నటి ప్రకటన చేశారు.

వలకువిడిగల కొందరు వ్యక్తుల పెదరింపులకు కాంగ్రెసునాయకులు తలవొగ్గారని మధ్యప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికల పరిణామం ఇతర రాష్ట్రాలలో ఏమిజరిగినప్పటికీ అవసరంగా చింతించ వలసరంలేనని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీయుతులు శ్రీ భూపతి, శ్రీ రంజన్, విఠూరి మిశ్రా, బకర్ అలీ మీర్జా, శ్రీ భద్రయాజీ ప్రభృతులు ఆ ప్రకటనపై సంతకాలు చేశారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ నుంచి జర్నలిస్టుల వాకౌట్

కలకత్తా, జూలై 25—లాలీలో ఒకజర్నలిస్టుపై కాంగ్రెసు సభ్యుడు దౌర్జన్యం జరిపారని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా పశ్చిమబెంగాల్ అసెంబ్లీ కార్యకలాపాల వార్తలను సేకరిస్తున్న పత్రికా విలేకరులు నేడు ప్రెస్ గ్యాలరీలనుంచి వాకౌట్ చేశారు.

ఈ విషయాన్ని పరిశీలించి కమిటీకి అప్పగించినపని అధ్యక్ష స్థానంలోవున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ హరిదాస్ మిశ్రా తెలియజేయగానే పత్రికా విలేకరులు 15 నిమిషాల తరువాత తిరిగి లోనికి వచ్చారు.

జర్నలిస్టు ఎవరైనా అవమానింపబడితే పట్టబడితే వారికి పార్టీ తరపున కాంగ్రెసు సభ్యుడు శ్రీ సుశీల్ ముఖర్జీ క్షమాపణ కోరుకొన్నారు.

పాకిస్తాన్‌కు చైనా ఆయుధాల సరఫరా

గెరిల్లా పోరాటానికి ఉపయోగ పడగలవట

న్యూఢిల్లీ, జూలై 25—

పాకిస్తాన్‌కు చైనా సరఫరా చేస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగాన్ని గెరిల్లా యుద్ధంలో వినియోగించ వచ్చునని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ వి.ఆర్. భగత్ నిన్న లోకసభలో చెప్పారు.

పాకిస్తాన్‌కు పీకింగ్ పెద్ద మొత్తంలో నిన్న ఆయుధాలతో పాటు రెండు పడాతి దళాలకు సరిపోయే ఆయుధ సామగ్రి సరఫరా చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసునని ఆయన అన్నారు. ఇండియా రక్షణ ప్రణాళికలను రూపొందించడం ఈ విషయాన్ని పరిగణలోకితీసుకొన్నట్టు శ్రీభగత్ తెలియజేశారు.

కంట్రోలు ధరలకు నూలు విక్రయం

మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 25— ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. శ్రీ కంఠం కార్యదర్శి శ్రీ జె. రాజన్నలు చేనేత మగ్గాల దగ్గర్లో సమావేశం ముందు పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాలు తెలియజేశారు.

చేనేత కార్మికులకు ఉపయోగించేరంగులు, తదితర వస్తువులకు కూడా ఎక్సైజ్ సుంకం నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు సూచించారు.

తుంగభద్ర ఆయకట్టు అభివృద్ధి

71 లక్షల వ్యయంతో పథకం అమలుకు ఏర్పాట్లు

గుల్బర్గా, జూలై 25— తుంగభద్ర ఆయకట్టులోని 40 వేల ఎకరాలకుమేలు 71 లక్షల వ్యయంతో ఈ సంవత్సరంవేద్య యోగ్యం చేయడానికి సంకల్పించినట్టు గుల్బర్గా డివిజనల్ కమిషనర్ శ్రీ ఎం. ఎస్. శంకరరావు నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో తోడ్పడగలమని కంకణకార్తాలోని వ్యవసాయ అభివృద్ధి సహాయ సంస్థ చేసిన ప్రతిపాదన ప్రభుత్వం ఆమోదించిందని, దాని ప్రకారం ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు అద్దెపద్ధతిపై సప్లయి కాగలవని ఆయన తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో హంపి ప్రతిత్రి ప్రసిద్ధి పొందిన ఒక కొత్త పిత్తనాళ్ని ప్రవేశపెట్టినట్టు, దాదాపు 400 ఎకరాలలో అపైదును పండిస్తున్నట్టు శ్రీ శంకరరావు చెప్పారు.

"రైతు వ్యతిరేక విధానం"

ఆంధ్రప్రదేశ్‌లో భూమి శిస్తును పెంచే యత్నంపట్ల ఆచార్య రంగా వ్యాఖ్య

మద్రాసు, జూలై 25— ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తును పెంచడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని "రైతు వ్యతిరేకతగ్గ"గా స్వతంత్రపార్టీ చైర్మన్ ఆచార్య ఎన్.జి. రంగా అభివర్ణించారు.

నిన్నటి శుక్రవారంనాడు విమానంలో ఢిల్లీ వెడుతున్న సందర్భంలో యు.ఎన్.ఐ విలేకరితో మాట్లాడుతూ ఈ విషయానికి సంబంధించి మద్రాసు కోర్టు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినప్పటికి శిస్తు పెంచాలనే ప్రయత్నం జరుగుతున్నదని శ్రీ రంగా అన్నారు.

వివిధ కాంగ్రెసేతర రాష్ట్రాలలో భూమి శిస్తు రద్దుచేస్తున్న సందర్భంలో ఆంధ్రలో శిస్తు పెంచడం విచిత్రంగా ఉందని స్వతంత్ర పార్టీ నాయకుడు అన్నారు.

నాగార్జునసాగర్ వర్క్‌ఛార్జ్‌డ్ ఉద్యోగులు

రిట్రెంచ్‌మెంట్ ఆగస్టు 9 వ తేదీవరకు వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూలై 2 — ప్రధాని పర్యటన కార్యక్రమంలో మార్పులు వచ్చిన దందున నాగార్జునసాగర్ డాం వర్క్‌ఛార్జ్‌డ్ ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్‌ను ఆగస్టు 9వ తేదీ వరకు వాయిదా వేశారు.

రాష్ట్రప్రభుత్వ నిధులంది రిట్రెంచ్‌మెంట్ ఆగస్టు ఒకటవ తేదీనుంచి జరుగుతుంది. రిజిస్టర్డ్ వీటిమట్టం 462 అయిగులు.

లియు షావ్‌చీని గద్దె దింపడానికి ఉద్యమం

గరిష్ఠ స్థాయికి చేరుకోనున్నట్టు వార్తలు

టోకియో, జూలై 25—

లియుషావ్ చీని, పీకింగ్‌లోని ఆయన అనుయాయులను అధికారం నుంచి తొలగించి వేయాలని మావో సేటుంగ్ సహచరులు తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారని, తెలుస్తున్నది. పీకింగ్ పీపుల్స్ డైలీ వీరి ఉద్యమాన్ని బలపరుస్తున్నది.

చైనాలో వివిధ రాష్ట్రాలలో మావోసేటుంగ్ అనుయాయులు ప్రభుత్వాల మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

మావో అనుయాయులు పీకింగ్‌లోని చైనా కమ్యూనిస్టుపార్టీ, చైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు నివసించే చుంగ్‌నాన్ హై ప్రాంతంలో పీఠులు పొడవునా గుడిసెలను వేసి, వాటిలో లియుషావ్ చీని పదవీ భ్రష్టం జేయాలనే వినాదాలు కల బ్యానర్లను వ్రాసి వుంచారట ఒక గుడిసెలో లియూషావ్ చీని తొలగించాలని కొందరు విరక్తపడిక బూనారట.

లియూ వర్గానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం తుది పట్టానికి చేరుకున్నదని జపాన్ పత్రిక అసాహి షింబున్ ఏలేకరి తెల్పుతున్నారు.

ఆగస్టు అయిదవతేదీనజరిగే ప్రజాప్రదర్శనలో లియూషావ్‌చీని బయటికిలాగడం సంబంధం కావచ్చని కొన్ని వర్గాలు సూచిస్తున్నాయి.

క్రితం సంవత్సరం ఆగస్టు పదవతేదీన మావోసేటుంగ్ స్వయంగా ఒక కుడ్యవార్తా పత్రికను వ్రాసి సాంస్కృతిక విప్లవానికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

లియూ వర్గాన్ని పారద్రోలడానికి, రాజకీయంగా సైద్ధాంతికంగా పదవి త్రవ్వడం చేయాలని పీకింగ్ పీపుల్స్ డైలీ పిలుపు ఇచ్చింది.

చైనాలో వివిధ రాష్ట్రాలలో మావోసేటుంగ్ అనుయాయులు ప్రభుత్వాల మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

మావో అనుయాయులు పీకింగ్‌లోని చైనా కమ్యూనిస్టుపార్టీ, చైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు నివసించే చుంగ్‌నాన్ హై ప్రాంతంలో పీఠులు పొడవునా గుడిసెలను వేసి, వాటిలో లియుషావ్ చీని పదవీ భ్రష్టం జేయాలనే వినాదాలు కల బ్యానర్లను వ్రాసి వుంచారట ఒక గుడిసెలో లియూషావ్ చీని తొలగించాలని కొందరు విరక్తపడిక బూనారట.

లియూ వర్గానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం తుది పట్టానికి చేరుకున్నదని జపాన్ పత్రిక అసాహి షింబున్ ఏలేకరి తెల్పుతున్నారు.

ఆగస్టు అయిదవతేదీనజరిగే ప్రజాప్రదర్శనలో లియూషావ్‌చీని బయటికిలాగడం సంబంధం కావచ్చని కొన్ని వర్గాలు సూచిస్తున్నాయి.

క్రితం సంవత్సరం ఆగస్టు పదవతేదీన మావోసేటుంగ్ స్వయంగా ఒక కుడ్యవార్తా పత్రికను వ్రాసి సాంస్కృతిక విప్లవానికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

లియూ వర్గాన్ని పారద్రోలడానికి, రాజకీయంగా సైద్ధాంతికంగా పదవి త్రవ్వడం చేయాలని పీకింగ్ పీపుల్స్ డైలీ పిలుపు ఇచ్చింది.

జెనీవాలో చైనా నాయకులకు బ్యాంకి అకౌంట్లు

వాషింగ్టన్, జూలై 25 — చైనీస్ నాయకులకు జెనీవాలో రహస్యమైన బ్యాంకి అకౌంట్లు కలవని, ఏ సమయంలో తిరుగుబాటు చెలరేగితే అన్నదు పలాయనం సాగించడానికి వీలుగా వారు ఒక జెట్ విమానాన్ని సతతం సిద్ధంగా వుంచుకుంటున్నారని సోవియట్ రేడియో ప్రకటించింది.

మాస్కోనుంచి ఒక రేడియోకేంద్రం జూలై 15 వ తేదీన చైనా నుద్దేశించి చేసిన ప్రసారంలో ఈ విషయం వెల్లడైంది. ఆ రేడియోకేంద్రం "పీస్-ప్రోగ్రెస్" రేడియోస్టేషన్ అను పేరుతో వ్యవహరిస్తున్నది. ఈ కేంద్రంతో ప్రభుత్వానికి సంబంధం లేకపోయినప్పటికి అది సోవియట్ రాజధానిలో పూర్తిగా ప్రభుత్వాధీనతతోనే నడుస్తున్నట్టు అమెరికన్‌లు తెలియజేశారు.

సోవియట్ రేడియో ఇంకా ఇలా పేర్కొన్నది. :

మావో అనుయాయులో అంతఃకలహాలు చెలరేగిన పరిణామంగా మావో వరీయులో పెక్కుమంది త్వరలోనే పీకింగ్ రాజకీయరంగంనుంచి నిర్గమింపవచ్చు.

"మావో పాలన మనిశ్చితపట్ల లేదా గమ భవిష్యత్తుపట్ల విశ్వాసంలేని కొందరు ఉన్నతాధికారులు మావోచే చిన్న బిన్నం కావింపబడిన చైనా నుంచి పలాయనం కావడానికి సర్వ సంసిద్ధులౌతున్నారు."

పీకింగ్‌లో విదేశి విలేకరులకు ప్రజల శిక్షలు

టేప్ రికార్డుల లాగివేత సముచితమైనదని చైనా అధికారుల సమర్థన

పీకింగ్, జూలై 25— పీకింగ్‌లోని స్వీడిష్ సాంస్కృతిక ప్రతినిధి,జాన్ విగర్స్‌సన్,స్కాండి నేవియన్ వార్తా సంస్థల ఏలేకరి, హెరాల్డ్ మాడెకాస్ టోరింలో గ్లోబ్ ఏలేకరి,రాండ్ ఓట్సియా టీనాన్నెన్ స్కేర్‌లో ఉన్న రాత్రి వైదికులు, ఇతర ప్రదర్శకుల అరుపులను రికార్డు చేయ ప్రయత్నిస్తుండగా ప్రజా శిక్షలకు గురి చేయబడ్డారు.

వైదికులు వీరి టేప్ రికార్డులను లాగుకొని తరవాత దౌత్యకార్యాలయం కాదులో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయానికి తీసుకొని వెళ్ళారు. వీరి కారువెంట వైదిక బృందాలు కూడా వెళ్ళాయి.

పోలీసులు వారిరోజరిపినదీర్ఘ తర్పులలో ప్రజలను కవ్వించారని వారి తర్పులు సముచితమైనవని తిరిగి ఇట్టి తప్పిదాన్ని చేయమని వాగ్దానం చేయాలని తీవ్రంగా హెచ్చరించబడినారు.

ఈ విలేకరు లెవ్వరికీ గాయాలు తగలలేదుకాని,ప్రదర్శకులు బెదురుతో కొట్టారు. పిడిగుద్దులు గుద్దారు-పోలీసులు వైదికులు వీరికి ప్రజల చేతుల్లో తీవ్రంగా దెబ్బలు తగులకుండా చూచారు.

సాంస్కృతిక విప్లవం ప్రారంభమైనవి మొదలు ఇప్పటివరకు ఇట్టి సంఘటనలు పది జరిగాయి. చైనా అధికారులు ఈ పది సందర్భాలలో ప్రజల తర్పులను సముచితమైనవని సమర్థించారు.

అరబ్ భూభాగాల రాబట్టడానికి గెరిల్లా పోరాటం

ఈజిప్టు అధ్యక్షులు నాసర్ సూచన

కయిరో, జూలై 25—గత నెలలో జరిగిన ఆరు రోజుల యుద్ధంలో అమెరికా ఇజ్రాయెల్‌కు తోడ్పడిందని, విమానాలను, పైలెట్లను పంపించిందని బక్కఅరబ్ అధ్యక్షులు గమాల్ అబ్దుల్‌నాసర్ గతరాత్రి ఆరోపించారు.

ఈజిప్టును సమర్థంగా రక్షించడానికి బక్క అరబ్ రిపబ్లిక్ సాయుధ దళాలను పునర్నిర్మించాలని నాసర్ అన్నారు. దురాక్రమణకు గురైన అరబ్ భూభాగాలను పొందియితీరాలన్నారు. పట్టుదలతో, దృఢమైన నిర్ణయంతో పనిచేసే భగవంతుడు విజయాన్ని ప్రసాదిస్తాడని ఆయన అన్నారు. యిజ్రాయీలీయుల వలె అరబ్‌లు గెరిల్లా యుద్ధాన్ని నడుపాలని యిజ్రాయీలీయుల మంచి నేర్చుకొనవలసినది కూడా ఉన్నదని నాసర్ [illegible]

జపాన్ దౌత్య కార్యాలయంపై రెడ్‌గార్డుల దాడి

టోక్యో, జూలై 25— దాదాపు 300 మంది రెడ్‌గార్డులు నేడు పీకింగ్‌లోని జపనీస్ వాణిజ్య కార్యాలయంపై దాడిచేసి, వాణిజ్య ప్రతినిధులు గూఢచారి చర్యలు జరుపుతున్నారని ఆరోపిస్తూ వారిని అయిదుగంటల పాటు విచారణ జరిపినట్టు జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ తెలియచేసింది.

అదే సమయంలో పీకింగ్ సిటీ భద్రతా సంస్థ ఉద్యోగులు జపనీస్ గదులను సోదా చేశారు.

భద్రతా దళం కేంద్రంపై నాగ విద్రోహుల దాడి

ఇంఫాల్, జూలై 25— మణిపూర్‌కు చెందిన ఇంఫాల్ సబ్ డివిజన్ పరిధిలోని పవారీ కొండలపై వున్న భద్రతా దళం కేంద్రంపై నిన్న నాగ విద్రోహులు ఆకస్మికంగా దాడి చేసినట్టు ఇక్కడకు అధికారికత్వ వర్తమానం చేరింది.

దాదాపు పాలు కాల్పులు జరిపిన తర్వాత నాగ విద్రోహులు దాడికి సమీపంలో వున్న అడవులలోకి వారిపోయారు. ఈ సందర్భంలో ప్రాణనష్టాలు సంభవించినట్టు వార్తలు లేవు.



వాయిదా పద్ధతిపై ట్రాన్సిస్టర్ రూ 25/- నెలవారీ వాయిదా పద్ధతిపై రూ 25/-లు అరిడు చేసే "స్కార్లెట్" 3 బ్యాండులు ఆల్ వరల్డ్ పోర్ట్ బుల్ ట్రాన్సిస్టర్ తెచ్చుకోండి. JAPAN AGENCIES. (-77) POSTBOX 1194, DELHI-6.

నోటిఫికేషన్

హిందూపూర్ మునిసిపాలిటీకి కావలసిన హోల్డింగ్ టాక్స్‌ను పెండరు షెడ్యూల్స్‌లో ఇవ్వబడిన వివరాలప్రకారం సప్లయ్ చేయడానికి 8.8.1967వ తేదీ సాయంత్రం నాలుగు గంటలవరకు కార్యదర్శి, ప్రత్యేకాధికారి, హిందూపూర్, మునిసిపల్ ఆఫీసుచే సీలు పెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన పెండర్లను అదే రోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు హాజరయిన పెండరుదార్ల సమక్షంలో తెరవబడును. పెండరు షెడ్యూల్స్, స్పెసిఫికేషన్‌లను పైన ఒకటికి రు 2/-లను మునిసిపల్ ప్రెజిడెంటు ఆఫీసు ఎప్పుడు పేళలలో చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

1. రు. 5,000లు మించగల చేనేత కాకి ద్రిల్లు, కాకిమాటీ, చీరలు, జాకెట్ క్లాత్ మున్నగునవి సప్లయ్ చేయడానికి
డిపాజిట్టు రు. 100/-.

2. యూనిఫారం కుట్టడానికి
డిపాజిట్టు రు. 25/-.

(సం) ఎన్. బాలకృష్ణారావు,
కార్యదర్శి, ప్రత్యేకాధికారి,
మునిసిపల్ ఆఫీసు,
తేది 20-7-1967, హిందూపూర్.

WANTED

రైల్వే, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటులలో టెలిగ్రాఫ్‌సుడగను, సిగ్నలర్లుగను వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోను ఆపరేటర్లుగను పనిచేసే నెల 1 కి 150/- రూ॥ మంది 200 రూ॥వరకు జీతము సంపాదించుటకు శిక్షణపొందే నిమిత్తం విద్యార్థి, విద్యార్థినులు S.S.L.C. P.U.C. H.S.C. pass లేక fail అయిన అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తుపారములు కోరబడుచున్నవి. షెడ్యూలు కేస్ట్ మరియు షెడ్యూల్డు ట్రైబ్స్ కేందిదేవ్వుకు మాత్రం రిజర్వు కాబడిన సీట్లు ఫ్రీగా ఇవ్వబడును.

ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ పారములకు 30 Np. Stamps పంపవలెను. టెలిగ్రాఫ్, టెలిఫోన్ కోర్సునందు మంచి తర్ఫీదునొంది రికగ్నైజు కాబడిన Certificate కలిగియున్న ఇన్‌స్ట్రక్టర్ కావలయును. వివరములకు : ప్రిన్సిపాల్, ఇండియన్ టెక్నికల్ టెలిగ్రాఫ్&వైర్‌లెస్ ట్రైనింగ్ కాలేజి, రెడ్డి హౌస్ రోడ్, తీపవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

వర్గీకృత ప్రకటన

ట్రైనింగు

వర్కర్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం స్థాపితం 1956,

ఈ దిగువ గవర్నమెంటు పరీక్షలకు శ్రేష్ఠమైన కోర్సులు నడిపించబడుచున్నవి.

1) సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ పరీక్షలు లోయర్, హయ్యర్ గ్రేడ్లు.

2) సివిల్, మెకానికల్ డ్రాఫ్ట్సుమన్ కోర్సులు.

3) యల్.సి.ఇ. ప్రవేశ పరీక్ష (entrance)

4) యల్.సి.ఇ., యల్.యం.ఇ. సైపర్ పరీక్షలు

రాష్ట్రమంతటిలో హెచ్చుశాతం పరిక్షలు, పస్టు క్లాసులు, స్టేటు పస్టులు సాధించిన సంస్థ. ప్రాస్పెక్టస్ అప్లికేషను పారములు ప్రిన్సిపాల్ గారికి ఒక రూపాయి మనియార్డరుచేసి పొందగలరు.

అమెరికాలో వర్ణ కలహాలు

అరాజకానికి దారితీస్తున్నాయని రిపబ్లికన్‌పార్టీ నాయకుల హెచ్చరిక

పరిస్థితుల అదుపుకు సైన్యం వినియోగం

వాషింగ్టన్, జూలై 25—

అమెరికాలోని ప్రధాన పట్టణాలలో ప్రబలుతున్న వర్ణకలహాలు త్వరితగతిన అరాజక పరిస్థితులను సృష్టిస్తున్నాయని రిపబ్లికన్ నాయకులు ఆరోపించారు. డెట్రాయిట్‌లో ఉత్పన్నమైన కలహాలు జాతీయ స్థాయిలో పన్నిన కుట్రఅని వీరు అభిప్రాయపడినారు.

జాన్సన్ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలోని వర్ణ విద్వేష సమస్యల ప్రాధాన్యాన్ని గుర్తించడంలో విఫలమైందని మాజీ అధ్యక్షులు ఐసెన్ హోవర్‌కల రిపబ్లికన్ సమన్వయ కమిటీ ఒక ప్రకటన జేసింది.

వర్ణకలహాల కారణాలను అమెరికా కాంగ్రెస్ తక్షణమే విచారించాలని రిపబ్లికన్ నాయకులు కోరారు.

డెట్రాయిట్‌లో బయలుదేరిన వర్ణకలహాలు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించాయి.

న్యూయార్క్, బ్రిడ్జి పోర్ట్, కనెక్టికట్, బర్మింగ్‌హామ్, అలాబామా, రాకెస్టర్‌లలో వర్ణ కలహాలు ఉధృతంగా ఉన్నాయి.

న్యూయార్క్‌లో హార్లెమ్ జిల్లాలో పీగ్రోలు పోలీసులమధ్య జరిగిన ఘర్షణలో తుపాకీగుండ్లకు గురై ఒకరు మరణించారు. పలువురు గాయపడినారు.

దావాపు వెయ్యిమంది పీగ్రోలు దుకాణాలను దోచివేశారని మంటలను రగులుకొల్పి భవనాలను నేలరాసి, కార్లను తగులబెట్టారని రాత్రుల సీసాలను పోలీసులపై వేశారని వార్తలు తెల్పుతున్నాయి. ప్రజలను వద్దుమణగడానికై నిన్న ఇక్కడికి వెయ్యిమంది పోలీసులు పంపబడ్డారు. న్యూయార్క్‌లో పీగ్రోలు నివసించే ప్రాంతంలోని స్పానిష్ విభాగంలోనే అల్లర్లు జరుగుతున్నాయి.

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకంపేట పంచాయితీ సమితికి యీ దిగువ నుదహరించిన వ్యవసాయ పరికరములు సప్లయిచేయుటకు 7-8-67 తేదీ మధ్యాహ్నము 2 గంటల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

1. పదరు టెండర్లు అదే రోజున సాయంకాలము 5 గంటలకు హాజరులో వున్న టెండరుదారుల లేక వారి ఏజంట్ల సమక్షమున శ్రీకంపేట సమితి స్పెషలు గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును.

2. ఒకవేళ పదరు టెండర్లు తెరువబడు దినము ఏ పరిస్థితులలోనైనా శెలవు దినముగా పరిగణింపబడెడియెడల ఆ మరుదటి దినమున పై (1)వ నూనవలో నిర్దేశించిన విధముగా అనుసరింపబడును.

3. ఏ కారణములు తెలుపకయే పదరు ఏ ఒక టెండరుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారము సమితి 7వ స్థాయీసంఘమునకు గలదు

4. రేట్లు వివరములు అంకెలలోను అక్షరములలోను కూడా వ్రాయింపవలయును.

5. శ్రీకంపేట పంచాయితీ సమితి పండ్సు క్రింద నిర్దేశింపబడిన డిపాజిట్లు మొత్తము రు 500/-లు పాలకొండ స్టేట్ బ్యాంకులోగాని, పబ్లిక్‌టరీలోగాని చెల్లించి, పదరు బ్యాంకు డ్రాఫ్టుగాని, చలానాగాని టెండరులకు జతపరచవలయును.

6. పదరు టెండరు ఆమోదించిన వారం దినములలోగా శ్రీకంపేట సమితి పండ్సుకు అదనముగా రు 500/-లు సెక్యూరిటీ డిపాజిట్టుగా చెల్లించవలసి యుండును మరియు నిర్ణీత డిపాజిట్టు. అదనపు సెక్యూరిటీ డిపాజిట్టుల మొత్తము అడిటు పూర్తి అయ్యేంత వరకు సమితి పండ్సులో నిల్వ యుండబడును.

7. టెండరుదారుడు నిర్ణీత కాలములో సరఫరాలు చేయలేని పక్షమున లేక తనంతట తానుగా టెండరుదారుడు తన టెండరును ఉపసంహరించుకొన్నను టెండరుదారుడు చెల్లించిన నిర్ణీత డిపాజిటు మరియు సెక్యూరిటీ డిపాజిట్లు నష్టపోవుటయేగాక భవిష్యత్తులో ఎట్టి టెండరులు అనుమతింపబడవు

8. టెండర్లు పంపు కవరుపై "వ్యవసాయ పరికరములు సప్లయి కొరకు టెండరులు ముగింపు తేదీ 7-8-67 ది" అని పూర్తిగా వ్రాయవలయును.

వ. నెం.	కావలసిన సరఫరా వివరములు	ఇంచుమించుగా టెండరు విలువ	నిర్ణీత డిపాజిటు మొత్తం	సరఫరా కాలము	స్వభావము
1.	గునపములు 8 అంగుళాలు 1½ సైజు 5'-3 విడివిడిగలవి				
2.	పాలిటు (మమిటి టాటా మాన్యు ఫాక్చరింగు మీడియం సైజులలో)	20 000/-	రు. 500/-	అర్డరు యిచ్చిన వారం దినములోపల	ఒక్కొక్క
3.	గడ్డపారలు (మమిటి టాటా మాన్యుఫాక్చరింగు మీడియం సైజులలో)				

వివరములు:

1. పైన వివరించిన వ్యవసాయ పరికరములు పంచాయితీ సమితి కార్యాలయం వద్ద మీ స్వంత ఖర్చులతో దెలివరీ యిచ్చింపవలయును.

2. పై నుదహరించిన వ్యవసాయ పరికరములు నాణ్యమైనవని సమితి వ్యవసాయ విస్తరణాధికారి సర్టిఫై చేసిన తరువాతనే తీసుకొనబడును

(సం) ఎ. రాయప్పరెడ్డి,
స్పెషల్ గ్రేడ్ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, శ్రీకంపేట.

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా శ్రీకంపేట పంచాయితీ సమితికి యీ దిగువ నుదహరించిన కొబ్బరి మొక్కలు మరియు పండ్ల మొక్కలు సరఫరాచేయుటకు తే 7-8-67 ది మధ్యాహ్నం 2 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

1. పదరు టెండర్లు అదే రోజున సాయంకాలము 5 గంటలకు హాజరులో ఉన్న టెండరుదారుల లేక వారి ఏజంట్ల సమక్షమున శ్రీకంపేట సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును.

2. ఒకవేళ పదరు టెండర్లు తెరువబడు దినము ఏపరిస్థితులలోనైనా శెలవు దినముగా పరిగణింపబడెడియెడల ఆ మరుదటి దినమున పై (1)వ నూనవలో నిర్దేశించిన విధముగా అనుసరింపబడును.

3. ఏ కారణములు తెలుపకయే పదరు ఏ ఒక టెండరుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారము సమితి 7వ స్థాయీసంఘమునకు గలదు

4. రేట్లు వివరములు అంకెలలోను అక్షరములలోను కూడా వ్రాయింపవలయును.

5. శ్రీకంపేట పంచాయితీ సమితి పండ్సు క్రింద నిర్దేశింపబడిన డిపాజిట్టు మొత్తం రు. 100/-లు పాలకొండ స్టేట్ బ్యాంకులోగాని, పబ్లిక్‌టరీలోగాని చెల్లించి పదరు బ్యాంకు డ్రాఫ్టుగాని, చలానాగాని టెండరులకు జతపరచవలయును.

6. పదరు టెండరు ఆమోదించిన వారం దినములలోగా శ్రీకంపేట సమితి పండ్సుకు అదనముగా రు. 100/-లు సెక్యూరిటీ డిపాజిటుగా చెల్లింపవలసి యుండును. మరియు నిర్ణీతడిపాజిటు మొత్తము రు. 150/-లు అదనముగా చెల్లించిన సెక్యూరిటీ డిపాజిటు రు 150/-లు మొత్తం రు 300/-లు అడిటు పూర్తి అయ్యేంత వరకు సమితి పండ్సు క్రింద నిల్వయుండబడును.

7. టెండరుదారుడు నిర్ణీత కాలములో సరఫరాలు చేయలేని పక్షము లేక తనంతట తానుగా టెండరుదారుడు తన టెండరును ఉపసంహరించుకొన్నను టెండరుదారుడు చెల్లించిన నిర్ణీత డిపాజిటు మరియు సెక్యూరిటీ డిపాజిట్లు నష్టపోవుటయేగాక భవిష్యత్తులో ఎట్టి టెండరులు అనుమతింపబడవు

8. టెండర్లు పంపు కవరుపై "పండ మొక్కల మరియు కొబ్బరి మొక్కల సప్లయికొరకు టెండరులు మరియు నిర్ణీత తే 7-8-67 ది అని పూర్తిగా వ్రాయవలయును.

వరుస నెం.	కావలసిన సరఫరా వివరములు	ఇంచుమించుగా టెండరు విలువ	నిర్ణీత డిపాజిటు	సరఫరా కాలము	స్వభావము
1.	(ఎ) జామ మొక్కలు (బి) సపోటా మొక్కలు (సి) నిమ్మ మొక్కలు (డి) బత్తాయి మొక్కలు (ఇ) నారింజ మొక్కలు (ఎఫ్) కమల మొక్కలు	రు 4700-00	150-00	అర్డరు యిచ్చిన వారం దినములోపల	పండ మొక్కల రకము
2.	కొబ్బరి మొక్కలు (ఎ) గంగాబొండాం (బి) చిన్నంగి (సి) హెవయార్ 1½ సం॥ వయస్సు 10 నుండి 15 అంగుళములు విడివిడిగలవి	రు 5000-00			

Total Rs 9700/-

1. పై పండ్ల మొక్కలు, కొబ్బరి మొక్కలు రేట్లు శ్రీకంపేట సమితి ఆఫీసువద్ద మీ స్వంతఖర్చులతో దెలివరీ చేయుటకు సూచింపవలెను.

పై నుదహరించిన విధ పండ్ల మొక్కలు నాణ్యమైనవని, ఆరోగ్యమైనవి అని సమితి వ్యవసాయ విస్తరణాధికారిచే సర్టిఫై చేసిన తరువాతనే తీసుకొనబడును

(సం) ఎ. రాయప్పరెడ్డి,
స్పెషల్ గ్రేడ్ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు
శ్రీకంపేట.

పయోజన విద్యార్థులకు పట్టు ప్రదానోత్సవం సందర్భంగా మొన్న కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో జరిగిన సభలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్, కలెక్టర్ శ్రీ జయకరు పి జాన్సన్‌లకు చిల్లకల్లు సమితి అధ్యక్షులు శ్రీ వి. ఆర్ జి. కె. ఎం. ప్రసాద్ స్వాగతం చెబుతున్నప్పటి దృశ్యం

తిరుపతి దేవస్థానం బోర్డులో ముస్లింకు సభ్యత్వం

శాసన సభలో శ్రీ ఒవాసి సూచన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ జులై 25 — తిరుపతి దేవస్థానం బోర్డులో ఒక ముస్లింను సభ్యుడిగా వేసుకోవాలని శాసనసభలో నిన్న ఒక కమ్యూనిస్టు సభ్యుడు, ఒక ముస్లిం సభ్యుడు కోరారు.

హజ్ యాత్ర కమిటీలో హైదరాబాద్ నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ ఒక సభ్యుడు కనుక, తిరుపతి దేవస్థానం బోర్డులో ఒక ముస్లింకు కూడా సభ్యత్వం వుండాలని మజిస్ సభ్యుడు సుల్తాన్ సాలా ఉద్దీన్ ఒవాసి కోరారు.

వేంకటేశ్వరస్వామికి ముస్లిం మహిళ బీబీ నాంచారమ్మ ఒక భార్య కనుక దేవస్థానం బోర్డులో ముస్లిం సభ్యుడు వుండడం బాగుండగలదని చెబుతూ ఈ సూచనను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. శివయ్య బలపరచారు.

దేవస్థానం బోర్డులో హరిజనులకు, మహిళలకు సభ్యత్వం ఇవ్వడం విషయమై శ్రీ రావిపాటి మహానంది ప్రశ్న వేసినప్పుడు పై విధంగా సూచించడం జరిగినది.

హాజ్ కమిటీకి, మత సంస్థలకు ఏమీ సంబంధంలేదని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

వార్తాపత్రికల ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా పరిశీలించే నిమిత్తం త్వరలోనే ఒక కమిటి ఏర్పాటు కానున్నట్టు న్యూస్‌ప్రింట్ వార్త. వార్తాపత్రికల పురోభివృద్ధికి, ముఖ్యంగా ప్రింటింగ్ మెషినరీ న్యూస్ ప్రింట్ వంటి ప్రధానావసరాలను సమకూర్చడానికి దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఒక ప్రణాళికను ఈ కమిటి రూపొందించగలదు.

విస్తృత ప్రాతిపదికపై పయోజన విద్యావ్యాప్తి

జగ్గయ్యపేటలో శ్రీ రాజగోపాల్ వివరణ

ముగ్ధ్యాల రాజా కృషికి ప్రముఖుల ప్రశంసలు

(ఆంధ్రజ్యోతి విలేకరి) జగ్గయ్యపేట జులై 25—

విస్తృత ప్రాతిపదికపై పయోజన విద్యావ్యాప్తి అవసరమని మొన్న ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం వి. రాజగోపాల్ సూచించారు.

పరిషత్తు ఉన్నతోన్నత పాఠశాల ప్రాంగణంలో చిల్లకల్లు ఎందాయితీ సమితి ఆధ్వర్యాన జరిగిన పయోజన విద్యార్థుల ఎదానోత్సవాన్ని. ఈరాజగోపాల్ ప్రారంభించారు. సభకు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ అధ్యక్షత వహించారు.

పయోజన విద్యార్థి శ్రీ వడీపల్లి ఆనందరావు స్వాగత వచనం సమర్పించారు.

సమితి అధ్యక్షులు శ్రీ వి. ఆర్. జి. కె. ఎమ్. ప్రసాద్ స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షులు శ్రీ వి.ఆర్ జి కె. ఎమ్. ప్రసాద్ ఉద్యారంగంలో చేసిన కృషి ప్రశంసిస్తూ పేరంట్సు అసోసియేషన్ తరపున శ్రీ సోనుగుంట్ల నాగేశ్వరరావు రాజాగారికి సూనన వస్త్రాలను ఎం. వి. సుబ్బారావు గ్రంథాలను సమర్పించారు.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ, ఈ సమితిలో పయోజన విద్య నడుగునెలల శిక్షణ సందర్భంలో ఉద్యోగులందరు బాగా కృషిసల్పారని చెప్పి, సమితి అధ్యక్షులు శ్రీ ప్రసాద్‌ను అభినందించారు. ఈసంవత్సరం పయోజన విద్యా ప్రాజెక్టు విస్తరణను ఆయన వివరించారు.

పయోజన విద్యలో శిక్షణ పొందిన విద్యార్థి, విద్యార్థినులకు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులకు కలెక్టరు సతీమణి శ్రీమతి కాథరిన్ జాన్‌సన్ బహుమతి ప్రదానం కావించారు ఈ సందర్భంగా కృషిచేసిన బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. దశరథ రామయ్య, స్కూల్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. శ్రీరామమూర్తి, ఎస్.ఇ.ఓ శ్రీ సుబ్బారావునుఅభినందించారు. సర్పంచ్ శ్రీ సామినేని విశ్వనాథం అభివందనాలతో సభ సమాప్తమైనది.

శాసనసభ్యులు శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్యశెట్టి డి ఇ ఓ శ్రీ ఆర్ దక్షరావు ఇరువురు అధికార, అనధికార ప్రముఖులు పెక్కుమంది పాల్గొన్నారు.

నూజివీడు రోడ్లు, భవనాలశాఖలో రిటెంచిమెంటు

ముఖ్యమంత్రి వద్దకు ప్రతినిధివర్గాన్ని పంపడానికి సంఘంచే ప్రతిపాదన

నూజివీడు, జులై 25— ఆంధ్రజాతీయ రోడ్డులు, భవనాల నూజివీడు యూనియన్ సర్వసభ్యసమావేశం 23వ తేదీ సాయంత్రం ఉయ్యూరు ఎస్టేట్ వద్ద శ్రీ మేకా విద్యాసాగర్ కుమార్ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ కింది తీర్మానాలను ఈ సమావేశం ఎకగ్రీవంగా ఆమోదించింది.

కృష్ణా రోడ్డులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నూజివీడు అసిస్టెంటు ఇంజనీరులచే రోడ్డులు, భవనాల శాఖలో ఎవెన్యూమణి దూరగాంగ్కు, రోడ్డు ఇన్‌స్పెక్టర్లకు ఇచ్చిన రిటెంచిమెంటు నోటీసును గురించి తీవ్రంగా పరిశీలించి, ఈ శాఖలో కార్మికులకు పది నుంచి 20 సంవత్సరాల సర్వీసు వున్నదని, అందువల్ల ఈ నోటీసును ఉపసంహరించుకోవలసిందిగా ఈ సమావేశం కోరింది.

ఇతర సంఘాలు పాసుభూతి చూపాలని, ఈ శాఖలో రిటెంచిమెంటును ఉపసంహరింప చేయడానికి జరిగే పోరాటాన్ని ప్రజలు ఇలవరచాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

రిటెంచి ప్రతిపాదనను ఉపసంహరింపచేయడానికి న్యాయమైన దర్యాప్తు నన్నిటినిగైకొనడానికి సర్వసభ్య సమావేశం అధ్యక్షులకు అధికారాన్ని ఇచ్చింది.

శాసన సభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, పట్టణ కార్యదర్శి శ్రీ జి. సూర్యనారాయణరావుల ద్వారా ముఖ్యమంత్రి, రోడ్డులు భవనాల మంత్రుల వద్దకు ప్రతినిధివర్గాన్ని పంపాలని ఈ సమావేశం తీర్మానించింది.

అరేకు వద్ద రోడ్డుకు గండి

కాజేపల్లిగూడెం, జులై 24— కడచిన కొద్దిరోజులనుంచి ఎక్కువ గోదావరిలో ఎడతెరిపి లేకుండావర్షం కురిసింది.

దెల్లా ప్రాంతంలో రైతులు తమ పొలాలు ఈ వరదలకు మునగకుండా చేయడానికి కొన్ని సందర్భాలలో రోడ్డుకు గండ్లు కొట్టినట్టు తెలుస్తున్నది.

కాజేపల్లిగూడెం గణపవరం - భీమవరం బస్సు రూటులో గండి కొట్టిన కారణంగా 22వ తేదీన ప్రజలు అరేకువద్ద ఒక డ్రైలు వడవవలసి వచ్చినది.

సినిమా ఆపరేటర్లకు సర్టిఫికెట్ల జారీలో జాగు

శాసనసభలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25—సర్టిఫికెట్ల జారీలో జరుగుతున్న జాప్యంవల్ల సినిమా ఆపరేటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి కాల్ అటెన్షన్ రూలులో 21 వ తేదీన శాసనసభలో శ్రీ టి. సి. రాజన్, శ్రీ ఈశ్వరరెడ్డి ప్రస్తావించారు.

కాల్ అటెన్షన్ నోటీసుకు ముఖ్యమంత్రి జవాబుఇస్తూ ఈ సమస్యకు సంబంధించిన వివరాలను తెలియచేశారు. గత ఏడాది అక్టోబర్ 26వ తేదీన శ్రీ పజీభూషణ్ రావు సర్టిఫికెట్లను "చెక్కినేట్" చేసి ఆయన స్థానంలో శ్రీ డి.వి. సుబ్బారావును గౌరవ కార్యదర్శిగా ఎగ్జామినర్స్ బోర్డు నియమించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్‌చేస్తూ శ్రీ పజీభూషణ్‌రావు హైకోర్టులో రిట్‌పిటిషన్ వేశారని. శ్రీ సుబ్బారావుకు రికార్డులను అప్పగించడానికి విరాళ రిందారని ఆయన వివరించారు. ఇంతలో శ్రీ తులపతి రావు వేసిన మరొక పిటిషన్‌ను పురస్కరించుకొని రికార్డులను అప్పగించవలసిందిగా శ్రీ పజీభూషణరావును హైకోర్టు ఆదేశించినదని, కాని ఈ ఉత్తర్వును కూడా శ్రీ పజీభూషణ్ రావు మన్నించలేదని ముఖ్యమంత్రి తెలిపారు.

పరీక్షల నిర్వహణ బాధ్యతను నేరుగా ప్రభుత్వ శాఖకే అప్పగించాలన్న సూచన గురించి సానుభూతితో పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

టెలిఫోన్స్ టారిఫ్ సవరింపు

హైదరాబాద్, జులై 25— టెలిఫోన్స్ హైదరాబాద్ జిల్లా మేజర్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ. కొన్ని కొన్ని సర్వీసులు, సౌకర్యాల కల్పన విషయంలో టెలిఫోన్స్ టారిఫ్‌ను పెంచినట్టు తెలియచేశారు.

కొత్త టెలిఫోన్‌ల కనెక్షన్‌లకు, ఎక్స్‌టెన్షన్‌లకు వసూలుచేసే రుసుమును 50 రూపాయలకు పెంచారు

కాజువల్ కనెక్షన్‌ల స్థాపన, అద్దె రేట్లను పెంచారు.

టెలిఫోన్ ట్రాన్స్‌ఫర్ రుసుము కూడా పెరిగినది.

బిల్లులను చెల్లించనందున "డిస్‌కనెక్ట్" చేసిన టెలిఫోన్‌లకు "రి కనెక్షన్" ఛార్జీలను 15 రోజులలోపుగా చెల్లిస్తే 25 రూపాయలు గాను అంతర్వాత చెల్లిస్తే 50 రూపాయలు గాను నిర్ణయించారు.

పెద్దాపురంలో కళాశాల స్థాపనకు సర్వసన్నాహాలు

సర్వారాయ ట్రస్టుచే అరలక్ష భూరి విరాళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పెద్దాపురం జులై 25—

ఇక్కడ కళాశాల స్థాపనకు స్థలం కొనుగోలు నిమిత్తం శ్రీసర్వారాయ ట్రస్టు నుంచి రు 50 వేల భూరి విరాళాన్ని అందించిన తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు చైయిర్మన్ శ్రీ ఎస్ బి.పి బి.కె సత్యనారాయణరావును నిన్న ఇక్కడ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు రాజా వత్సవాయి వేంకట కృష్ణంరాజ బహద్దర్ అభినందించారు.

శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షతన ఇక్కడ మహారాణి బుచ్చి నీలయమ్మ సత్రంలో, "శ్రీ రాజా వత్సవాయి బుచ్చి నీలయమ్మ జగపతి బహద్దర్ మహారాణి కాలేజీ" సంస్థ కార్యాలయానికి శాసన సభ్యులు, కాలేజీ కమిటీ ఉపాధ్యక్షులు రాజా వేంకట కృష్ణంరాజ బహద్దర్ ప్రారంభోత్సవం చేశారు.

మహారాణి కాలేజీని ఈ విద్యా సంవత్సరంనుంచే ప్రారంభించేందుకు నిర్ణయత్తు చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు కావస్తున్న కృషిని ఆయన శాఘించారు. పరిశ్రమ వసూలు చేయడంలో ఆయన చూపుతున్న పౌరవను శ్రీ కృష్ణంరాజా బహద్దర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ విద్యా సంవత్సరం నుంచే కళాశాలను నెలకొల్పవలెనని గతనెల 24 వ తేదీన ప్రారంభించిన కృషి ఈ నెల 24 వ తేదీ వరకు ఎలా అభివృద్ధి చెందినదీ కాలేజీ కమిటీ అధ్యక్షులు. పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి.పి.బి.కె. సత్యనారాయణరావు వివరిస్తూ ముఖ్యంగా రైతులు ఎకరాకు 20 రూపాయలు విరాళమిస్తే సర్వశాస్త్ర పరికరాలతో ఉత్తమమయిన ఆదర్శవంతమైన కళాశాలను నెలకొల్పుకోవచ్చునని సూచించారు.

పెద్దాపురం, సామర్లకోట పట్టణాల ప్రజలువారి లక్షరూపాయలు విరాళాలు ఇస్తే, ఎరివర గ్రామాల నుంచి రెండు, మూడు లక్షలను వసూలుచేయ వీలుకలుగుతుందని ఆయన అన్నారు. పదిలక్షల రూపాయలు వుంటే కాని కళాశాల స్థాపన సాధ్యంకాదని ఈ కాలేజీకి మహారాణి బుచ్చినీలయ్య సత్రం నిధులనుంచి మూడు లక్షలు ఎలాగూ లభించాయి కనుక. మిగిలిన ఏడులక్షల రూపాయలను పెద్దాపురం రెవిన్యూ డివిజన్‌లో ప్రజలు రాశులివ్వడం ద్వారా ముందుకు రావలెనని ఆయన కోరారు.

పై స్థిర తరగతులకు ప్రాధాన్యం ఇవ్వనున్న ఈ కళాశాల మరి పక్షం రోజులలోనే ప్రారంభం కాగలదని, ఈ రోజుల్లో ప్రిన్సిపాల్, లెక్చరర్ల నియామకం జరగగలదని, ఈ రోజుకంటే ఇక్కడ సత్రంలో గల కార్యాలయంలో విద్యార్థుల నుంచి అభ్యర్థన పత్రాలు స్వీకరించనున్నామని కాలేజీ కమిటి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు తెలియజేశారు.

పట్టణ ప్రముఖులు శ్రీ ఆకెళ్ళ వ్యాఘ్రేశ్వర వందన సమర్పణం జేశారు.

విజయవాడలో సిగరెట్లు అధిక ధరలకు విక్రయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ జులై 24—హైదరాబాద్ వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ పరిధిలో విజయవాడ పరిసర ప్రాంతాలలో సిగరెట్ల ధరలు విపరీతంగా పెరిగాయి.

ఆ కంపెనీకి చెందిన సరకులను దోకు వర్తకులు నిల్వచేసి, చిల్లర వర్తకులద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు ఇక్కడ తెలియవచ్చింది.

నిన్న మొన్నటిదాకా బారినాల్, సాహెబ్ కింగ్, సిగరెట్ పెట్టె 25 పైసలు అమ్మేవారు. కాని నేడు 40 పైసలకు విక్రయిస్తున్నారు

25 పైసలకు అమ్మే రకాలన్నీ 35 పైసలకు నేడు వర్తకులు బాహాటంగా విక్రయిస్తున్నారు.

ఇంపీరియల్ టొబాకో కంపెనీకి చెందిన బర్కిలీ కింగ్సు, తదితర రకాల సిగరెట్లు నిర్ణీత ధరలకంటె అయిదు పైసలు పెచ్చు రేటుకు అమ్ముతున్నారు.

నిత్యావసర వస్తువుల ధరల నిరోధానికి విశాఖలో కృషి

అక్కడ అక్కడ కలెక్టరుకు ఐక్య సేవాసమితి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, జులై 25—

నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలపట్ల స్థానిక పౌరులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు.

ఇక్కడి ఐక్య సేవాసమితి అధ్యక్షులు, మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజు, సభ్యులు శ్రీయుతులు ఎస్. పైడిరెడ్డి నాయుడు, ఎన్. ఎస్. ఎన్. రెడ్డి, తామిశెట్టి ఎల్లాజీరావు విశాఖజిల్లా కలెక్టరు శ్రీ అబీద్ హుస్సేనును కలుసుకొని ఎప్పుడినుండో, వంటనూనెలు, చింతపండు, మిర్చి, తర్కర లోగుడు, తదితర సరకులను పట్టణంలో రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా చేస్తే ధరల పెరుగుదలను అరికట్టడానికి వీలవుతుందని ప్రతినిధులు తెలిపారు.

బోకు వర్తకులను కలెక్టరు సమావేశపరచి, వారిని చిల్లర వర్తకులకు న్యాయమైన ధరలకు విక్రయించేటట్టు నిర్బంధపెట్టాలని వారు కోరారు.

బంగారుడీగేలు బియ్యం బదులు అప్పుడు బియ్యం సరఫరా చేయవలెనని కూడా వీరు అభ్యర్థించారు.

విశాఖపట్నం జిల్లా ప్రధాన వర్తక కేంద్రాలలో, గ్రామాలలో వర్తకులు నిత్య జీవితావసర వస్తువుల ధరలను రోజురోజుకు పెంచి అమ్ముతున్నందున పేదలు, మధ్యతరగతి ప్రజలు అవస్థలపాలైన ఇబ్బందులకు లోనవుతున్నారు.

వర్తకులు కొన్ని సరకులను దాచివైచి సరకులు లేవంటూ మరొకవైపున ఆ సరకులనే హెచ్చు ధరలకు అమ్ముతున్నారు.

ప్రభుత్వం వారు కంట్రోల్ పథించిన సరకులు ఆ ధరలకు లభించడంలేదు. ముఖ్యంగా సెనగపప్పు, నూనె, పైదా, వంటదార, గోధుమ దొరకడంలేదు వర్తకుల వద్ద హెచ్చు రేట్లకు మాత్రం ఈ సరకులు లభ్యమవుతున్నాయి.

హోటళ్ళలో ధరలు కూడ రోజు రోజుకు పెరుగుతున్నాయి. కిరాణా సరకులు విపరీతమైన ధరలకు వర్తకులు అమ్ముతున్నందునే తాయి ధరలు పెంచవలసిన వస్తువు. కంట్రోల్ ధరలకు ఏ సరకు కూడ దొరకడం లేదని హోటల్ యజమానులు చెబుతున్నారు.

సిగరెట్లు, చుట్టలు బీడీలు, అగ్గిపెట్టెలు రెట్టింపు ధరలకు లభ్యమవుతున్నాయి.

ప్రభుత్వంవారు ఎప్పటి కప్పుడు వర్తకులతోకు చిల్లర ధరలను తనిఖీచేస్తూ సామాన్య పేద ప్రజల అవస్థల నివారణకు కృషి చేయడం అత్యావశ్యకమని సామాన్యులు భావిస్తున్నారు.

హిందూపురంలో చక్కెరకై కటకట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, జులై 25— పట్టణంలో చక్కెర చీటీ బజారులో కిలో నాలుగు రూపాయలకు కొనలేక ప్రజలు చాలా బాధ పడుతున్నారు. కార్డులపై కుటుంబానికి చొక్క డిపోలో అందచేస్తున్న చక్కెర చాలడం లేదు. చొక్కడిపోలో కూడా మోసం జరుగుతున్నదని అనుకుంటున్నారు. చక్కెర కొరత వల్ల బెల్లం ధర కూడా పెరిగిపోయినది. కుటుంబాలలో బెల్లం కాఫీ కూడా చేసికొనలేని పరిస్థితి ఏర్పడినది. చక్కెరకు బదులు చాలా హోటళ్ళలో కాక్రిన్ కలిపి ఇస్తున్నారు.

రియర్ అడ్మిరల్ శ్రీ కె. ఆర్. నాయర్

తూర్పుతీరం నౌకా దళ స్థావరాల అధిపతిగా నియామకం

విశాఖపట్నం, జులై 25— తూర్పుతీరంలోని నౌకా దళ స్థావరాలకు రియర్ అడ్మిరల్ కేశవ విశ్వేశ్వర రామకృష్ణ నాయర్ నిన్న బాధ్యత తీసుకున్నారు.

రియర్ అడ్మిరల్ నాయర్‌ను ఇక్కడ నియమించడంవల్ల ఇక్కడ నౌకా స్థావరానికి ఒక ఉన్నతస్థాయి చేకూరింది నౌకా డాక్‌యార్డు. ఇతర నౌకారక్షణ విభాగాల నిర్మాణంవంటి నౌకా విస్తరణ విధానాలు ఈయన నియామకంవల్ల తగిన విధంగా వృద్ధి చెందుతాయి.

అన్ని తరగతులకు చెందిన సుమారు వేల మంది ఉద్యోగులకు ఈ డాక్‌యార్డు ఉపాధి కల్పించినదని బట్టి [illegible] తరువాత రియర్ అడ్మిరల్ నాయర్ ఎంతగా విలీనదులలో పేర్కొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల నిరోధానికి అనకాపల్లిలో సమావేశం

అనకాపల్లి, జులై 25— పట్టణంలో నిత్యావసర వస్తువుల ధరల నిరోధానికి ఈ నెల 28 వ తేదీ సాయంత్రం ఉయ్యూరు ఎస్టేట్ వద్ద శ్రీ మేకా విద్యాసాగర్ కుమార్ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ కింది తీర్మానాలను ఈ సమావేశం ఎకగ్రీవంగా ఆమోదించింది.

కృష్ణా రోడ్డులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నూజివీడు అసిస్టెంటు ఇంజనీరులచే రోడ్డులు, భవనాల శాఖలో ఎవెన్యూమణి దూరగాంగ్కు, రోడ్డు ఇన్‌స్పెక్టర్లకు ఇచ్చిన రిటెంచిమెంటు నోటీసును గురించి తీవ్రంగా పరిశీలించి, ఈ శాఖలో కార్మికులకు పది నుంచి 20 సంవత్సరాల సర్వీసు వున్నదని, అందువల్ల ఈ నోటీసును ఉపసంహరించుకోవలసిందిగా ఈ సమావేశం కోరింది.

ఇతర సంఘాలు పాసుభూతి చూపాలని, ఈ శాఖలో రిటెంచిమెంటును ఉపసంహరింప చేయడానికి జరిగే పోరాటాన్ని ప్రజలు ఇలవరచాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

రిటెంచి ప్రతిపాదనను ఉపసంహరింపచేయడానికి న్యాయమైన దర్యాప్తు నన్నిటినిగైకొనడానికి సర్వసభ్య సమావేశం అధ్యక్షులకు అధికారాన్ని ఇచ్చింది.

శాసన సభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, పట్టణ కార్యదర్శి శ్రీ జి. సూర్యనారాయణరావుల ద్వారా ముఖ్యమంత్రి, రోడ్డులు భవనాల మంత్రుల వద్దకు ప్రతినిధివర్గాన్ని పంపాలని ఈ సమావేశం తీర్మానించింది.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయతీ నిధులు

నిజామాబాద్ సమితిలో సలహా

నిజామాబాద్, జులై 24— నిజామాబాద్ పంచాయితీ సమితి సమావేశం శ్రీ మూలే శ్వరరావు అధ్యక్షతన 19 వ తేదీన జరిగింది.

పంచాయతీ అధికారుల కృషిని ఈ సమావేశం ఎనుపరిశీలించింది. 1966 - 67 వ సంవత్సరపు నివేదికను కూడ ఈ సమావేశం ఆమోదించింది.

మామూలు పిడుగుల మాదిరిగా పాస్పీటు ఎక్కువలను వసూలు చేసి సమితి ద్వారా వసూలుకాని ఎదుగా చేయాలని ప్రభుత్వాన్ని కోరడానికి ఈ సమావేశం తీర్మానించింది.

జిల్లా పంచాయితీ అధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా సమితుల సంయుక్త సమావేశానికి హాజరయ్యారు.

పెషల్ గ్రేడ్ బి. డి. ఓ. శ్రీ ఎ. బి. కివన్‌రావు సమితి అధిక పరిస్థితిని గురించి వివరిస్తూ విందు ఎదురుకు పంచాయతీలు తమ స్వంత నిధులను ఉపయోగించుకోవాలని సలహాయిచ్చారు.

తాడేపల్లిగూడెం మంచినీటి సరఫరా పథకం

("ఆంధ్రజ్యో

అజ్ఞాత నాగ నాయకుల పీకింగ్ పయనం

ఫిజో సలహా మేరకు జరిగినట్టు కోహిమాలో అధికారవర్గాల వెల్లడి

కోహిమా, జులై 24 —

గత ఫిబ్రవరిలో నాగ విద్రోహులు ఫిజో సలహా మేరకు చైనా వెళ్ళినట్టు నిన్న ఇక్కడ అధికారిక్యా తెలియపర్చింది.

1965 జులైలో లండన్ వెళ్ళిన శ్రీ కె. వి. వాలీ ద్వారా ఫిజో పై సలహా ఇచ్చారు. నాగ నాయకులందరు ఈ సలహాను ఆమోదించలేదని. చైనావారి సహాయం కోరడం ప్రమాదకరమని భావించారని తెలుస్తున్నది.

అయితే తినుపీల్ నాయకత్వాన వున్న ఒక వర్గం నాగవిద్రోహుల ఫెడరల్ ప్రభుత్వానికి కూడా తెలియజేయకుండా చైనా వెళ్ళినట్టు తెలుస్తున్నది.

అయితే అప్పటి మంచి కాము ఎవరినీ చైనా పంపలేదని, ఏవరు చైనా వెళ్ళినట్టు తమకు తెలియదని అజ్ఞాత నాగనాయకులు చెబుతున్నారు.

అజ్ఞాత నాగనాయకులకు అనుకూలమైన పరిష్కారం పాదించడానికి ఫిజో యత్నిస్తున్నట్టు కానవస్తున్నది.

లోకసభలో ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 25 — నాగ విద్రోహులలో అతివాదుల కార్యకలాపాలు లెమ్నింటిని అజ్ఞాత నాయకులలో ఎక్కువమంది ఆమోదించ లేదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ మొన్న లోకసభలో చెప్పారు.

అజ్ఞాత నాగనాయకులలో అధికసంఖ్యాకులు కేంద్ర ప్రభుత్వంతో ఏకీభవించారని, అందువల్ల వారితో సంప్రతింపులు విరిసివేసే ప్రశ్న లేదని ఆయన అన్నారు.

అజ్ఞాత నాగనాయకత్వంలో మార్పులు సంభవమా?

అజ్ఞాత నాగనాయకులతో సైనిక "ఉద్యోగులు" జనరల్ జెహౌటీ, ప్రస్తుత అజ్ఞాత నాయకత్వం స్థానే సైనిక నాయకత్వాన్ని ఏర్పాటుచేయాలని కోరతున్నట్టు విశ్వసనీయ వర్గాలవారు తెలియజేశారు.

కడపజిల్లా మార్కెటింగ్ సొసైటీ

రసాయనిక ఎరువుల నిల్వలలో తరుగులు లేవట

హైదరాబాద్, జులై 25 — కడపజిల్లా మార్కెటింగ్ సొసైటికి చెందిన గోదాములలో రసాయనిక ఎరువుల నిల్వలలో తరుగులు లేవని సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నిన్న రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

అడిషనల్ రిజిస్ట్రార్, కలెక్టరు కలిసి నిల్వలను తనిఖీ చేశారని వారికి ఎట్టి తరుగులు కనిపించలేదని ఆయన చెప్పారు. తర్వాత జులై రెండవవారంలో ఒక డివ్యూటీ రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో ఒక ఆడిట్ బృందం వెళ్ళి ఈ నిల్వలను తనిఖీ చేసినదని, ఈ బృందం నివేదిక అందిన తర్వాత సభకు సమర్పిస్తామని మంత్రి తెలిపారు.

శ్రీ బి. రత్నసభాపతి ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి జవాబిస్తూ మంత్రి పైవిధంగా ప్రకటించారు.

మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి జులై 23 వ తేదీన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వ్యవసాయావసరాలకు ప్లాయిజేసే విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించడం సాధ్యం కాదని స్పష్టంచేసినట్టు కొయంబత్తూరు వార్త.

రాజకీయ సంక్షోభంతో ధరల తగ్గుముఖం

మధ్యప్రదేశ్‌లో పరిస్థితి

భోపాల్, జులై 25 — మధ్యప్రదేశ్ ప్రభుత్వం సంక్షోభానికి గురి అయిన సందర్భంలో రాష్ట్రంలో ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయి.

ఇప్పటివరకు క్వింటాల్ 150 నుంచి 160 రూపాయలవరకు అమ్ముతున్న గోధుమల ధర 130కి పడింది. అవాల ధర క్వింటాలికు ఎదిరూపాయలుతగ్గింది. వంట నూనెల ధరలు నాలుగైదు రోజుల క్రితం లీటర్ అయిదురూపాయలు ఉంటే ఇప్పుడు 4.50 రూపాయలు మాత్రమే ఉన్నది.

బియ్యం ధర క్వింటాల్‌కు 40 నుంచి 50 రూపాయల వరకు పడిపోయింది.

ఇందోర్, పరిశ ధాన్యం మార్కెట్టులో కూడా ధరలు తగ్గుముఖం పట్టినట్టు వార్తలు వస్తున్నాయి.

డివ్యూటీ రిజిస్ట్రార్ ఆచూకీపై దర్యాప్తు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 — కాకినాడకు చెందిన కోఆపరేటివ్ సొసైటీల డివ్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. వెంకట సుబ్బయ్య ఉనికిని గురించి తెలుసుకోవడానికి దర్యాప్తు చేయవలసిన అవసరం ఇంకలేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన సభలో చెప్పారు

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని ఈ విషయమై పోలీసులు దర్యాప్తు జరిపి వున్నారని అన్నారు.

కాకినాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి వ్యవహారాలలో కొన్ని అవక తవకలను పేర్కొంటూ శ్రీ ఎమ్. వెంకట సుబ్బయ్య ఆడిట్ నివేదికను సమర్పించినందున శ్రీ సుబ్బయ్యను తంపివేసివుంటారని అనేక మంది సభ్యులు విమర్శించారు. దర్యాప్తు నివేదికను సభకు సమర్పించాలని వారు కోరారు.

సభ్యులకు అవకాశముంటే "పైలు ఇవ్వమని ముఖ్యమంత్రిని అడుగవచ్చునని" స్పీకర్ అన్నారు.

ఇంతకాలం గడిచిన తర్వాత సెంట్రల్ పోలీసులు దర్యాప్తుచేసే ప్రయోజనం వుందదన్నారు.

"పైలును నే నెలా సమర్పించగలను. సభ్యులు ప్రశ్నలు వేయవచ్చును" అని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ సి.వి.కె రావు చేసిన ప్రధానప్రశ్నకు అంతకుముందు సహకార శాఖ మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి జవాబిస్తూ, శ్రీ సుబ్బయ్య కుటుంబానికి 1963 నవంబర్ ఒకటవ తేదీ నుంచి ఈ సంవత్సరం జూన్ నెలాఖరువరకు నెలకు రు 71.25 చొప్పున పింఛను ఇచ్చారని, ఈ మొత్తంలో సగం మొత్తాన్ని 1970 వరకు పింఛనుగా ఇస్తారని, ఇంతే కాక రు 3,187.50 ల గ్రాట్యుటీని కూడా ఇచ్చారని, చెప్పారు.

ఈ మొత్తాలు ఇంతవరకు శ్రీ సుబ్బయ్య కుటుంబానికి అందలేదని శ్రీ వావిలాల అనగా, ఈ విషయమై దర్యాప్తుచేస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

అసెంబ్లీలో చమత్కారవ్యాఖ్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 — సమాచార పౌర సంబంధాల శాఖ పద్దులపై నిన్న సాయంత్రం తిరిగి చర్చలు కొనసాగినప్పుడు పలువురు సభ్యులు చమత్కారంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిదాయకంగా వున్నాయి.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య: కోట్ల రూపాయలు పెట్టుబడితో కూడుకున్న బృహత్తర విస్తరణ కార్యక్రమాలను ఆదనపు ఖర్చు లేకుండానే అమలు జరుపుతామంటున్నారు మంత్రి. మన రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యత అంతా వారికే అప్పగిస్తే ఇవ్వ అని మంత్రం పెడతారేమో. విడ్డూరముతుంది. కానీ. తిండి లేకుండానే పెరిగిపోతుందట. ఎలా సాధ్యమో? ఈ శాఖ ప్రజలకు చెవులు, కండ్లు వంటి దంటున్నారు. దాని కార్యక్రమాలు చూస్తూవుంటే మైకం కమ్ముతున్నది. వింటూంటే చెమటు వస్తున్నది.

డెమోక్రాటిక్ సభ్యుడు శ్రీ టి. ఎస్. రాజన్: విస్తరణ కార్యక్రమం అమలు జరిగితే మహిళలకు వంట చేయడానికి కానీ, తెలుగుకు పొలానికి వెళ్ళేందుకుకానీ తీరిక దొరకనంత బృహత్తరంగా వున్నది. విస్తరణ కార్యక్రమం "ఇంతింతై వటుడింతై" అన్నట్టు ప్రభుత్వాన్నే మ్రింగేటట్టున్నది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతులగున్నయ్య: షావుకార్లు సినిమా థియేటర్ల బొమ్మలే కాక, కావలసిన్నట్టు బొమ్మలు కూడా "ఆంధ్రప్రదేశ్" పత్రికలో ప్రచురిందారి. అధ్యక్షా: 18 సంవత్సరాలనుంచి ఎం. ఎల్. ఏ. గా వున్నాను. ఒక్కసారి నా బొమ్మ పడలేదు.



ఆక్స్‌ఫర్డ్‌లోని ఆల్‌సోల్స్ కాలేజి పనుపున ఒక ఐరిష్ చిత్రకారుడు గీసిన డాక్టర్ రాధాకృష్ణన్ తైలవర్ణ చిత్రపటమిది. ఆ కాలేజీ హాలులో ఇప్పుడిది ఆవిష్కరించబడింది

"ఫైనాన్స్ బిల్లును సెలక్ట్ కమిటీకి నివేదించాలి"

లోకసభలో చర్చను ప్రారంభిస్తూ స్వతంత్రపార్టి నాయకుడు శ్రీ రంగా సూచన

న్యూఢిల్లీ, జులై 25 —

ఆర్థిక బిల్లును సభవారు ఆమోదించడానికి ముందు సెలక్ట్ కమిటీకి నివేదించాలని ఆచార్య రంగా నిన్న లోకసభలో సూచించారు.

ఆర్థిక మంత్రి వన్నులలో రాయితీలను గురించి ప్రకటించిన తర్వాత లోకసభలో ఆర్థికబిల్లుపై చర్చ ప్రారంభమైంది. ఈచర్చ 15 గంటలపాటు జరుగుతుంది.

ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం "సడలింపు" ధోరణిని అనుసరించినందుకు ఆచార్య రంగా హర్షం వెలిబుచ్చారు.

ఆచార్య రంగా చర్చను ప్రారంభిస్తూ, ప్రభుత్వం ఎదికోట్ల రూపాయల మేరకు కొత్త వన్నుల భారాన్ని తగ్గించినప్పటికి వాటిని నూరు కోట్ల రూపాయల మేరకు తగ్గించాలనే తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు.

ఈ కొత్త వన్నుల విధింపువల్ల కరవు భత్యాన్ని ఇంకా పెంచాలనే కోర్కెకు బలం చేకూరుతున్నదని. మాంద్య ఎదిస్థితులు అధికం కావడానికి కూడా దోహదం ఏర్పడగలదని ఆయన అన్నారు.

కనుక ఈ వన్ను ప్రతిపాదనలు ఎంతో అనర్థకరమైనవని శ్రీ రంగా వక్కాణించారు.

వన్నులు ఎగవేసే మార్గాల నన్నింటిని నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలని శ్రీ రణన్ సేన్ (మితవాద కమ్యూనిస్టు) కోరారు.

లక్ష రూపాయలకుపై వచ్చే ఆదాయాన్ని పూర్తిగా పారిశ్రామిక, వ్యావసాయక అభివృద్ధికి ప్రత్యేకంగా ఒకనిధిని ఏర్పాటుచేసి, అందులో జమకట్టాలని ఆయన సూచించారు.

శ్రీ తులసీదాస్ జాదవ్ (కాంగ్రెస్-మహారాష్ట్ర) తమ ప్రసంగంలో మహారాష్ట్రకు రావలసిన నీటి వాటా అందుబాటులో వుండేటట్టు కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని జాప్యం లేకుండా పరిష్కరించాలని కోరారు.

అస్సాంకు చెందిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె. ఎన్. హజారికా కేంద్రం, అస్సాం ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక సహాయం చేయాలన్నారు. రాష్ట్రం చెల్లించవలసిన కేంద్రం ఋణాలకు మారటోరియం ప్రకటించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

కేరళలో ఆహార పరిస్థితి తీవ్రంగా వుందని, ఏ క్షణంలో చైనా కరువువల్ల బాధలు సంభవించవచ్చునని కేరళ అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. చక్రపాణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ తెన్నేటి ప్రసంగం

శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఆంధ్ర) ప్రసంగిస్తూ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేసే విషయంలో ఆర్థిక మంత్రి వైఖరివిబట్టి ప్రభుత్వం ఆహార సమస్యను ఎదిక్కరించడం గురించి తీవ్రంగా యోచించడంలేదని తేలుతున్నదని అన్నారు.

వచ్చే మూడేళ్ళలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కావలసిన 17 కోట్ల రూపాయలకు మించి ప్రభుత్వం అమెరికా బియ్యం దిగుమతి చేసుకొనడానికి ఖర్చుపెడుతున్నదని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంవల్ల ప్రతి సంవత్సరం అదనంగా ఏడు లక్షల టన్నుల బియ్యాన్ని ఉత్పత్తిచేయడం సాధ్యంకాగలదని, ఈ మొత్తం అమెరికా నుంచి ప్రతి సంవత్సరం తెచ్చుకొనే బియ్యంకంటె ఎక్కువ అనికూడా ఆయన వివరించారు.

అదనంగా ఉత్పత్తి అయిన బియ్యాన్ని వాటి అవసరమున్న మైసూరు, మహారాష్ట్రలకు ఇవ్వవచ్చునని, అయితే, కృష్ణాజలాల వంపిణీలో అవి చిక్కులను కల్పిస్తానే వున్నవని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

ఆకలి అవేదాన్ని పృష్టిస్తుందనే విషయాన్ని ఆర్థికమంత్రి గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్టులో కేటాయించిన నిధులే ప్రతి సంవత్సరం పంపబడి కోట్లు రూపాయలు మిగిలిపోతున్నట్టు ఆడిట్‌లో వెల్లడి అవుతుండగా నాగార్జున సాగర్‌కు స్థాయ్యులేదని చెప్పి ఆర్థిక మంత్రి వాదంలో వసలేదని ఆయన అన్నారు.

ఆర్థిక మంత్రి మరింత వివేచనను, దూరదృష్టిని ప్రదర్శించవలసిన దేశం దాగుపడబోదన్నారు.

హైదరాబాద్ సూపర్ బజార్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 — హైదరాబాద్‌లోని సూపర్‌బజార్‌లో కుళ్ళిపోయిన కూరగాయలను అమ్ముతున్నారని కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి మామునూరి కిష్టమ్మరెడ్డి నిన్న రాత్రి శాసనసభలో ఏర్పాటుచేశారు. కూరగాయల కొనుగోలుకు కూడా బిల్లులు ఇవ్వాలని ఆమె సూచించారు.

తూర్పు గోదావరి పరిషత్తు చైర్మన్‌పై హక్కుల తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 — శాసనసభ సమావేశ మవుతున్న కాలంలో జులై 13, 14 తేదీలలో పరిషత్తు సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకుగాను తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి. ఏ. కె. సత్యనారాయణరావుపై హక్కుల తీర్మానాన్ని కాకినాడకు చెందిన సభ్యుడు ప్రతిపాదించారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తనతో సహా అనేక మంది శాసన సభ్యులు పరిషత్తు సమావేశానికి హాజరు కాలేకపోయారని సభ్యుడు తెలిపారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కాలంలో పరిషత్తు సమావేశాలను ఏర్పాటు చేయవద్దని పరిషత్తుల చైర్మన్‌లను ఆదేశించినట్టు పంచాయతీరాజ్ మంత్రి హామీ ఇచ్చి వున్నారని ఈ కారణంచేత తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ ప్రవర్తన శాసనసభ సభ్యుల హక్కులకు భంగకరంగా వున్నదని ఆ సభ్యుడు అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా ఇలాగే సంభవిస్తున్నదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బి. విజయకుమార రాజు అన్నారు.

ఈ విషయమై పరిశీలించి జవాబు ఇవ్వడానికి వ్యవధి కావాలని ముఖ్యమంత్రి కోరారు.

తీర్మానాన్ని చేటికి స్పీకర్ వాయిదా వేశారు.

సమాచారశాఖ పునర్వ్యవస్థీకరణ

అదనంగా ఎట్టిఖర్చుపుండబోదని అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాద్, జులై 25 — సమాచారశాఖ పునర్వ్యవస్థీకరణవల్ల అదనంగా ఎట్టిఖర్చు పుండబోదని సమాచారశాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మీబాబూజీ నిన్న అసెంబ్లీలో పునరుద్ఘాటించారు.

సమాచార పౌరసంబంధాలశాఖ పద్దులను ఆయన నిన్న అసెంబ్లీలో సమర్పించారు. ఈ సంవత్సరానికి ప్రణాళికేతర వ్యయం రు. 58,96,800 లు, ప్రణాళిక వ్యయం రు. 11, 14, 000 లను దానిలో ఆయన సూచించారు.

సమాచార శాఖ కార్యక్రమాలను గురించి ఆయన సమీక్షించారు. సమాచార శాఖను పునర్వ్యవస్థీకరించ వలసిన అవశ్యకతను గురించి మంత్రి వివరించారు.

సమాచార శాఖను ఏవిధంగా పునర్వ్యవస్థీకరించ నున్నదీ కూడా మంత్రి వివరించారు.

నాలుగవ ప్రణాళికాంతానికి ప్రతి గ్రామానికి ఒక రేడియో శ్రవణ కేంద్రాన్ని సమకూర్చాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది నాలుగవ ప్రణాళికా కాలంలో 12 వేల కమ్యూనిటీ రేడియో సెట్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది.

నల్లగొండ జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నికకు తేదీ

భువనగిరి జులై 25 — నల్లగొండ జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక వచ్చేనెల 17 వ తేదీన జరపవలెనని జిల్లా కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి నిర్ణయించారు.

పూర్వపు అధ్యక్షుడు రాజీనామా చేయడం వలన ఈ ఎన్నిక జరుగనున్నది.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 25 —

వెండి 1 కిలోగ్రాము	360.00
" 10 గ్రాములు	3.65

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	400.00
పాలకొల్లులో	370.00
అమలాపురంలో	350.00

ధాన్యం

అక్కుబళ్ళు	31.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కుబళ్ళు	66.50
వెంబర్లు	73.02

అపరాలు

కందులు	128.00
మినుములు	185.00
పెసలు	135.00
శనగలు	165.00
వేరుశనక్కాయ	113.04
వేరుశనగ పప్పు	181.25
వేరుశనగ నూనె	376.20

మద్రాసు మార్కెట్ (క్లోసింగ్)

మద్రాసు, జులై 25 —

వేరుశనగ నూనె	362.00
వేరుశనగ పిండి	42.00
వేరుశనగపప్పు	148.00
ఆముదపు నూనె	300.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జులై 25 — శ్రీ కె. జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్: నెం. 43089)

[ధరలు 100 కె. జి. లకు]

వనువు	220.00	250.00
కందులు	130.00	13[illegible].00
ఎర్ర కందులు చిన్నవి	125.00	130.00
పెసలు	130.00	145.00
మినుములు	168.00	190.00
శనగలు	165.00	168.00
ఉలవలు	68.00	70.00
వత్తి గింజలు	70.00	72.00
మంచినూనె	31.50	31.75
పెద్ద కందిపప్పు	180.00	182.00
చిన్న కందిపప్పు	170.00	174.00
మినపప్పు	270.00	275.00
పెసరపప్పు	185.00	190.00
పిరి శనగపప్పు	195.00	200.00
ఇలాతికాయ	125.00	130.00
ధనియాలు	140.00	155.00
శనగపప్పు	205.00	210.00
బెల్లం	165.00	175.00
మిర్చి	230.00	235.00
చింతపండు	250.00	380.00
ఉల్లిగడ్డలు	25.00	29.00
గోధుమలు	140.00	155.00
ఎర్ర గోధుమలు	130.00	—
మక్క గోధుమలు	—	—
కుసుమలు	105.00	106.00
నువ్వులు [తెల్లవి]	230.00	250.00
ఇలాతి పలుకులు చిన్నవి	152.00	165.00
ఇలాతి పలుకులు పెద్దవి	230.00	240.00
ఆముదాలు	132.00	134.00
తైదులు	—	—
ఆముదం నూనె		300.00

క్రీడాభిరామం

సింహళం సర్వీసెస్‌పై ఇండియా ఘన విజయం

8-0 గోల్స్ తేడాతో ప్రపంచ విజేతల గెలుపు

కొలంబో, జులై 25 —

హాకీలో ప్రపంచ విజేతలైన ఇండియా జట్టు నిన్న ఇక్కడ డిఫెన్స్ సర్వీసెస్ జట్టును 8-0 గోల్స్‌తో ఓడించి అతి సులువుగా విజయం సాధించింది.

మొదటి హాఫ్‌లో ఇండియా జట్టు 6-0 గోల్స్ ఆధిక్యంలో వుంది.

సింహళం జట్టు ఇండియా దాటికి నిల్వలేకపోయింది. మొదటి 15 నిమిషాలలోనే ఇండియా జట్టు మూడు గోల్స్ చేసింది.

రైట్ ఇన్‌సైడ్ ఇందర్ సింగ్ బాగా విజృంభించి డిఫెన్సు జట్టును నిస్తేజులను చేశాడు ఇందర్ సింగ్ మొత్తం నాలుగు గోల్స్ కొట్టాడు.

ఇండియా జట్టులో బలదేవ్‌సింగ్ రెండు గోల్స్, జాని మొహమ్మద్, పీటర్ చెరి ఒక గోల్ చేశారు.

పీటర్ ఆట ప్రారంభమైన మూడవ నిమిషంలోనే మొదటి గోల్ చేసి ఇండియా జట్టు స్కోర్‌ను ప్రారంభించాడు.

తర్వాత ఇందర్‌సింగ్ మరొక గోల్ చేయడంతో ఇండియా 2-0 ఆధిక్యంలోకి వచ్చింది.

మరికొద్దు నిమిషాలకు జాని మొహమ్మద్ బంతిని కొట్టగా అది గోల్‌కీపర్ పాక్షకు తగిలి వెనుకకు వచ్చింది. దానిని బలదేవ్ సింగ్ గోల్‌కు పంపాడు.

20వ నిమిషంలో ఇందర్‌సింగ్ కొట్టిన గోల్ అప్పటికంటె చెప్పుకోతగినది.

ఇందర్‌సింగ్ నాల్గవ గోల్ అతి అతుకుణంలో వచ్చింది.

బలదేవ్‌సింగ్ అయిదవ గోల్. ఇందర్ సింగ్ ఆరవ గోల్ చేయగా 6-0 స్కోరువద్ద మొదటి హాఫ్ పూర్తి అయింది.

రెండవ హాఫ్‌లో ఇందర్‌సింగ్, జాని మొహమ్మద్‌లు చెరొకగోలుచేయగా ఇండియా 8-0 తో మ్యాచ్‌ని గెలుపొందింది.

రేపు 26వ తేదీన ఇండియా జట్టుప్రధాని ఎలెవెన్ జట్టుతో ఆడవలసివున్నది.

కృష్ణన్ ఆధిక్యం

బోర్గమ్ (స్వీడన్), జులై 25 — ఇండియా యాకు చెందిన ఆర్. కృష్ణన్ 6-3, 6-3 తేడాతో జర్మనీకు చెందిన రిచర్డ్ కసెల్‌ను ఓడించి ఇంటర్నేషనల్ జర్మన్ కౌండ్రాబిన్ పెన్సిల్ టోర్నమెంట్‌లో ఆధిక్యంలో వున్నారు.

ప్రస్తుతం ఇద్దరిలో ఎవరికిస్తున్న ఆస్ట్రేలియా ఆటగాడు చార్లీ మర్లిగాన్ 6-3, 6.2 తో హాకంజర్ (స్వీడన్)ను ఓడించాడు.

పంజాబ్ పోలీసు జట్టుపై బెంగుళూరు జట్టు గెలుపు

మద్రాసు, జులై 25 — బెంగుళూరు 51వ ఆర్మీ సర్వీస్ వర్క్‌షాపు జట్టు పంజాబ్ పోలీసు జట్టుపై 1.0 తేడాతో గెలుపొంది. ఆబ్రహాం సంతోషం మెమోరియల్‌కప్‌కు జరిగేఆల్ ఇండియా ఇన్విటేషన్ ఫుట్‌బాల్ పోటీలలో మెయి ఫైనల్స్‌కు చేరుకున్నది.

మొదటి హాఫ్‌లో ఎవరూ ఒక్క గోలూ చేయలేదు. బెంగుళూరు జట్టులో లెఫ్టినెంట్ రాజు ఈ ఒక్క గోలు సాధించాడు. ఈ పోటీ నిన్న ఇక్కడ జరిగింది.

గుంటూరులో హాకీ, బాస్కెట్ బాల్ పోటీలు

గుంటూరు, జులై 25 — రంగరాయ మెమోరియల్ బాస్కెట్ బాల్, రాజా హరి హర ప్రసాద్ మెమోరియల్ హాకీ పోటీలు ఆగస్టు 12 నుంచి 16వ తేదీవరకు గుంటూరులో జరుగుతాయని యంగ్‌మెన్స్ క్లబ్ టోర్నమెంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణ తెలియజేశారు.

ఎంట్రీలు పంపడానికి గడువును జులై 31వ తేదీ వరకు పొడిగించినట్టు, ఎంట్రీలు "ప్రధాన కార్యదర్శి, యంగ్‌మెన్స్ క్లబ్, లక్ష్మీపురం, గుంటూరు-2" చిరునామాకు పంపాలని ఆయన తెలియజేస్తున్నారు.

కొత్తగా మార్పుచేయబడిన టెలిగ్రాఫ్ రేట్లు

(1967 జూలై 20 నుండి అమలుకు వచ్చును)

టెలిగ్రాఫ్ సర్వీసులను భరించుటలో ఖర్చులు అధికమైనందున ఈ క్రిందివిధముగా రేట్లు కొద్దిగా మార్పుచేయవలసివచ్చినది.

మార్పుచేయబడిన కొత్తరేట్లు:

ఇండియాలో (ప్రెస్ టెలిగ్రాములు మినహా) టెలిగ్రాములు:

కనీసపు పదములు యిప్పుడు 10 పదములకు బదులు 8 పదములుగా లెక్కింపబడును. కాని, కనీసపుఛార్జీలలో మాత్రముమార్పులులేవు. అవి యిదివరకటివలేనే వుండగలవు.

సాధారణము: రు. 1/- ఎక్స్‌ప్రెస్: రు. 2/-

అభినందన టెలిగ్రాములు: 8 పదములకు కనీసపు ఛార్జీ. సాధారణ టెలిగ్రాములకు లోగడ 75 పైసలుగా వున్నది. యిప్పుడు 80 పైసలుగాను, ఎక్స్‌ప్రెస్ అభినందన టెలిగ్రాములకు లోగడ రు. 1.50గా వున్నది. యిప్పుడు రు. 1.60గాను మార్పుచేయబడినది. అదనపు పదములు: అదనపు పదములకు ఛార్జీ చేయు రేట్లలో మాత్రము మార్పులు లేవు. ప్రతి అదనపు పదమునకు సాధారణ టెలిగ్రాము అయినయెడల 10 పైసలున్నూ, ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాము అయినయెడల 20 పైసలున్నూ ఛార్జీ చేయబడును.

టెలిప్రింటర్సు: సాలుకు రెంటు రు. 1500/—

టెలెక్సు: సాలుకు రెంటు: 5 కె. ఎం. టెలెక్సు ఎక్సుచేంజి వరకు రు. 1500/— అంతకుపైన ప్రతి కె.ఎం.నకు (మార్పు లేదు. రు. 75 పైసలుపుల ఛార్జీలో మార్పు లేదు.

భారత తంతి & తపాలా శాఖ

davp 67/120

సవరించిన టెలిఫోన్ రేట్లు

(1967 జులై 20వ తేదీనుంచి అమలు)

రెంటల్

ఎక్స్ఛేంజి లైన్స్	సంవత్సరవారీ	నెలవారీ
లోకల్ ఏరియా (పరిమితంగావున్న సర్వీస్ హవర్స్ కాకుండా 300 లైన్స్‌కు తక్కువ వున్న ఎక్స్ఛేంజస్)	రు. 300	రు. 27
బాట్ సైడ్: పర్ ఎడిషనల్ km లేక పార్టు		
ప్లాటీ రేట్ సిస్టం	రు 120	రు. 12
మెజార్టు రేట్	రు. 30 పెర్ క్వార్టర్	
కాజుయల్ కనక్షను	రు. 25 (కనీసం)	
మెజర్డ్ రేట్		
11—30 రోజులు	రు. 50 (50 కాల్స్ ఉచితం)	
31—60 రోజులు	రు. 100 (100 కాల్స్ ఉచితం)	
ప్లాటీ రేటు	రు. 2.50 రోజు ఒకటికి.	
ఎక్స్‌టెన్షన్స్	పి. ఎ.	
ఇంటర్ కమ్యూనికేషన్ కాకుండా ఇంటర్నల్	రు. 100	
ఇంటర్ కమ్యూనికేషన్‌తో ఇంటర్నల్ ఎక్స్‌టెన్షన్	రు. 150	
PABX		
5—లైన్	రు. 600	
9—లైన్	రు. 1200	

ఇతర చార్జీలు

ఇన్‌స్టలేషన్	
కాజుయల్ కనక్షన్	రు. 30
ఇతరత్రా	రు. 50
షిఫ్టింగ్ అండ్ సాటెలి రి కనెక్షన్	రు 50
15 రోజులలోపల	రు. 25
తరువాత	రు. 50
షిఫ్టింగ్	
ఒకే గదిలో	రు. 25
ఇతర కేసులలో	రు. 50

భారత తంతి, తపాలా

davp 67/127

Prined and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor / Narla VenkateswaraRao

బారాబతి రాఫిల్ - కటక్

ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతింపబడినది)

"23-7-67 న జరిగిన "డ్రా" వివరములు

ప్రథమ బహుమతి రూ. 1,10,000 లు

శ్రీ ఐనల్ హోక్, పశ్చిమబెంగాల్

మూడు సెకండు ప్రయిజులు ఒక్కొక్కరికి రూ. 27,500 చొప్పున

శ్రీ నిమల్‌చంద్ర సోనోవాల్, అస్సాం

శ్రీ తిలక్ రాజ్, లక్నో.

శ్రీ అరుణకుమార్ భట్టాచార్జీ, కలకత్తా

మూడు థర్డు ప్రయిజులు ఒక్కొక్కరికి రూ. 13,750 లు చొప్పున

శ్రీ దూదసర్జీ లంగ్సా అహ్మదీ, మరియు విన్సింగ్ థిల్లీ మరియు ప్రకాశ్‌సింగ్, కలకత్తా.

ఇంకనూ 999 ప్రయిజులు గలవు. పూర్తి లిస్టులు మూడు వారములు దాటిన తదువరి వ్రాయగలవు.

NEXT DRAW

ముగింపు తేదీ 31—10—67. "డ్రా" తేదీ 10—12—67

టికెట్టు రూ. 1.00 15 టికెట్లు 10.00

టికెట్టు పుస్తకములు సిద్ధముగాయున్నవి. భారీగా ఆర్డరిచ్చు వారలకు ఆకర్షణీయమగు అవకాశములు గలవు. పూర్తి వివరములకు:

పూళ్ళ వెంకటేశ్వర్రావు.

చీఫ్ డిస్ట్రిబ్యూటరు మరియు డ్రా కమిటీ మెంబరు

(ప్రొ॥ దయాల్ అండ్ కో., పవరుపేట, ఏలూరు, వ॥గో॥ జిల్లా, (ఆ